11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 74 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 20 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :74 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 20 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


- ప్రేమ, సేవకు ప్రతిరూపం సత్యసాయి... బాబాతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం చంద్రబాబు
- పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు
- హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఈ భూమిపై మనం చూసిన దైవ స్వరూపం బాబా అని కొనియాడిన సీఎం
- రూ.100 స్మారక నాణెం, తపాలా బిళ్లను విడుదల చేసిన ప్రధాని, ముఖ్యమంత్రి
- విద్య, వైద్యం, తాగునీటి రంగాల్లో బాబా సేవలను గుర్తు చేసుకున్న చంద్రబాబు




## పుట్టపర్తి పవిత్ర భూమి...
# ఇక్కడ ఏదో మహత్తు ఉంది

- పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ
- రూ.100 స్మారక నాణెం, తపాలా బిళ్లను విడుదల చేసిన ప్రధాని
- సాయి బోధించిన ప్రేమ, సేవా మార్గం ప్రపంచానికి ఆదర్శమని వ్యాఖ్య

‘వోకల్ ఫర్ లోకల్’ మంత్రం..
పుట్టపర్తి వేదికగా ప్రధాని మోదీ కీలక పిలుపు

వివరాలు 2లో..

# చెవిరెడ్డి కుటుంబ ఆస్తుల జప్తు...

## ఏపీ ప్రభుత్వం సంచలన ఆదేశాలు

- మద్యం కుంభకోణంలో చెవిరెడ్డి కుటుంబ ఆస్తుల జప్తునకు ఆదేశం
- చెవిరెడ్డి, ఆయన కుమారులు, బంధువుల పేరిట ఉన్న ఆస్తులపై చర్యలు
- రూ. 54.87 కోట్ల నల్లధనం లావాదేవీలు జరిపినట్టు సిట్ గుర్తింపు
- తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని ఆస్తులు జప్తు
- సిట్ విజ్ఞప్తి మేరకు హెూం శాఖ కీలక ఉత్తర్వులు జారీ




పెన్ పవర్ డెస్క్: ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులను జప్తు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చేసిన సిఫార్సులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

వివరాలు 2లో..

# అన్నదాత అభివృద్ధికి పంచసూత్రాలు

- కడప జిల్లాలో ‘అన్నదాత సుఖీభవ’
- రెండో విడత నిధులు విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్లు జమ
- వ్యవసాయ రంగ అభివృద్ధికి పంచసూత్ర ప్రణాళిక వెల్లడి
- ప్రకృతి సేద్యం, టెక్నాలజీ వినియోగంపై రైతులకు పిలుపు
- రాయలసీమను పారిశ్రామిక, హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని హామీ



పెన్ పవర్ డెస్క్: రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు తమ ప్రభుత్వం పటిష్టమైన పంచసూత్ర ప్రణాళికతో ముందుకు వెళుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ఐటీ నిపుణులకు ఎంతటి కీర్తిప్రతిష్ఠలు ఉన్నాయో, ఆంధ్రప్రదేశ్ రైతులు

వివరాలు 2లో..



## బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు

- నితీశ్‌ను కూటమి నేతగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు
- పాట్నాలోని గాంధీ మైదానంలో రేపు ప్రమాణ స్వీకారం చేయనున్న నితీశ్
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 200కు పైగా స్థానాలు గెలిచిన ఎన్డీయే కూటమి

వివరాలు 2లో..

# ఎన్‌కౌంటర్ భయం ఉన్న మావోయిస్టులు 2026 మార్చి లోపల లొంగిపోండి

## ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర

- జియ్యమ్మవలస ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి
- మృతుల్లో కీలక నేతలు ఉన్నట్లు భావిస్తున్నామన్న ఇంటెలిజెన్స్ ఏడీజీ
- ఆపరేషన్ కగార్ ముగింపు లోపల లొంగిపోవాలని పిలుపు



వివరాలు 2లో..

# జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం

- గ్రేటర్ ఎన్నికలపై జనసేన ఫోకస్
- పోటీకి సిద్ధమన్న గ్రేటర్ హైదరాబాద్ జనసేన అధ్యక్షుడు రాజలింగం
- కూకట్‌పల్లిలో పార్టీ నేతలతో కీలక సమావేశం

పెన్ పవర్ డెస్క్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉందని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజలింగం స్పష్టం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కేపీహెచ్‌బీలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్

వివరాలు 2లో..




# ఆత్మాహుతి దాడి అమరత్వం కాదు, ఘోర పాపం



- ఢిల్లీ పేలుళ్ల నిందితుడి వీడియోపై స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ
- ఇస్లాంలో ఆత్మాహుతి, అమాయకుల హత్య నిషిద్ధమని స్పష్టీకరణ
- కొత్త ఉగ్రవాద ముఠాపై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించిన ఒవైసీ

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### ఏపీలో పెద్ద స్కెచ్ వేసిన మావోయిస్టులు.. అందుకే విజయవాడలో మకాం?

ఏపీలో ఒక్కసారిగా మావోయిస్టుల అలజడి భయాందోళనలకు గురిచేస్తోంది. కొన్నేళ్లుగా జాడలేని మావోయిస్టులు భారీ సంఖ్యలో రాష్ట్రానికి రావడం, ప్రధాన నగరాల్లో తలదాచుకోవడంతోపాటు వారి వెంట భారీ ఆయుధ సామగ్రిని గుర్తించడంతో అంతా ఉలికిపాటుకు లోనయ్యారు. ప్రధానంగా అల్లూరి జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్కౌంటరు జరిగిన గంటల వ్యవధిలోనే విజయవాడ, ఏలూరు, కాకినాడ, అమలాపురంలో తలదాచుకున్న 50 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఒక్క విజయవాడ నగరంలోనే 30 మంది పట్టుబడటం చూస్తే.. వారు ఏదో భారీ ప్లాన్ తోనే ఇక్కడికి వచ్చారని పోలీసులు అనుమానిస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రరాజధాని అమరావతి చుట్టుపక్కల ప్రాంతాల్లోనే మావోయిస్టులు మకాం వేయడం సంచలనంగా మారింది. ప్రస్తుతం అధికారికంగా అమరావతి రాజధానిగా ఉన్నప్పటికీ విజయవాడ కేంద్రంగానే మొత్తం రాజకీయం నడుస్తోంది. ఈ నగరంలోనే వీవీఐపీ మూమెంట్ ఎక్కువగా ఉంటుంది. గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతోపాటు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇలా మొత్తం రాజకీయ, అధికార యంత్రాంగం అంతా విజయవాడ మీదుగానే రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో భారీ సంఖ్యలో మావోయిస్టులు విజయవాడలో మాటు వేయడంపై అనేక సందేహాలను వ్యక్తం చేస్తున్నారు.

దండకారణ్యంలో పూర్తిగా దెబ్బతిన్న మావోయిస్టులు రాష్ట్రంలో ఏదైనా దాడి చేసి తమ ఉనికిని చాటుకోవాలనే ఆలోచనతోనే రాష్ట్ర రాజధాని పక్కనే ఉన్న విజయవాడను ఎంచుకున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రధానంగా వీవీఐపీ మూమెంట్ ఎక్కువగా ఉన్న విజయవాడలో మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ, హిడ్మా అనుచరులు ఉండటంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మావోయిస్టులు పట్టుబడిన న్యూ ఆటోనగర్ పక్కనే ఉన్న పోరంకిలో ఓ కన్వెన్షన్ హాలులో జరిగే కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ వస్తుంటారు. ఈ కారణంగానే మావోయిస్టులు ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నారా? అన్న కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు.

కాగా, పది రోజుల క్రితం కూలీల ముసుగులో వచ్చిన మావోయిస్టులు న్యూఆటోనగర్ లో ఒక భవనంలోని మూడో అంతస్తును అద్దెకు తీసుకున్నారు. పూర్తిగా కమర్షియల్ కాంప్లెక్స్ అయిన ఆ భవనంలో మావోయిస్టులు అద్దెకు తీసుకున్న ఫ్లాట్ చుట్టూ షెట్టర్లు మాత్రమే ఉన్నాయి. అలాంటి చోట పది రోజులుగా మాటు వేసిన మావోయిస్టులకు ఉదయం అల్పాహారం నుంచి మధ్యాహ్నం, రాత్రి భోజనాలను ఒక కారులో తెచ్చి ఇచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. పది రోజుల క్రితం భవనంలోకి వెళ్లిన 30 మంది మావోయిస్టులు ఒక్కరు కూడా ఎప్పుడూ బయటకు రాలేదని అంటున్నారు.

కానీ, వారికి రోజూ ఆహారం ఇస్తుండటంతో అనుమానం వచ్చిన స్థానికులు కారు డ్రైవరును ప్రశ్నించారని సమాచారం. కూలి పనులకు వచ్చారని, తమ కంపెనీ ప్రారంభానికి సమయం ఉన్నందున వారికి రోజూ భోజనాలు తెచ్చి ఇస్తున్నట్లు ఆ కారు డ్రైవర్ చెప్పాడని స్థానికులు పోలీసులకు తెలిపారు. న్యూ ఆటోనగర్ ప్రాంతంలో ఇలా కూలి పనుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి జనాలు రావడం సహజమే కనుక స్థానికులు వారిని కూలీలుగానే భావించారు. అయితే పోలీసులు అరెస్టు చేసిన తర్వాత న్యూ ఆటోనగర్ ప్రాంత వాసులు ఉలిక్కి పడ్డారు. ఇక వారికి మూడు పూటల ఆహారం సరఫరా చేసింది ఎవరు అన్నది తేలాల్సివుంది. విజయవాడకు చెందిన ఓ మహిళ మావోయిస్టు సానుభూతిపరురాలుగా ఉన్నారని, ఆమె మావోయిస్టులకు ఆహార ఏర్పాట్లు చేసిందని అంటున్నారు. ఆ మహిళ పేరు తెలుసుకోవాలని నగర వాసులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# పుట్టపర్తి పవిత్ర భూమి.. ఇక్కడ ఏదో మహత్తు ఉంది

శ్రీ సత్యసాయి బాబా బోధించిన ప్రేమ, సేవా మార్గాలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో జరిగిన శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రూ.100 స్మారక నాణేన్ని, ప్రత్యేక తపాలా బిళ్లను ఆవిష్కరించారు. హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభలో మోదీ మాట్లాడుతూ.. సత్యసాయి బాబా జీవితం 'వసుధైవ కుటుంబం' అనే భారతీయ భావనకు నిలువుటద్దమని కొనియాడారు. "లవ్ ఆల్, సర్వ్ ఆల్" అనే ఆయన సందేశం అజరామరమని, బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన స్థాపించిన సంస్థలు మానవ సేవే మాధవ సేవ స్ఫూర్తితో సేవలను కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. భుజ్ భూకంపం వంటి విపత్తుల సమయంలో సత్యసాయి సేవాదళ్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో 100 గిర్ జాతి ఆవులను పేద కుటుంబాలకు ప్రధాని తన చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'రాష్ట్రీయ గోకుల్ మిషన్' ద్వారా పేదల జీవితాల్లో మార్పు తెస్తున్నామని వివరించారు.

దేశం 'వికసిత్ భారత్' లక్ష్యంతో ముందుకు సాగుతోందని, దీనికి ప్రజా భాగస్వామ్యం అత్యంత కీలకమని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ 'వోకల్ ఫర్ లోకల్' మంత్రాన్ని స్వీకరించి, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని కోరారు. తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థలు బలపడి 'ఆత్మనిర్భర్ భారత్' సాకారమవుతుందని పేర్కొన్నారు. సత్యసాయి బాబా ప్రేరణతో కరుణ, శాంతి మార్గంలో పయనిస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

**ప్రేమ, సేవకు ప్రతిరూపం సత్యసాయి... బాబాతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం చంద్రబాబు**

ఈ భూమిపై మనకు తెలిసిన, మనం చూసిన దైవ స్వరూపం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. ప్రేమ, సేవ, శాంతి, పరిష్కారానికి బాబా నిలువెత్తు నిదర్శనమని ఆయన కొనియాడారు. పుట్టపర్తిలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబా సేవలను స్మరించుకుంటూ ప్రధాని రూ.100 విలువైన స్మారక నాణేన్ని, ప్రధాని మోదీతో కలిసి సీఎం చంద్రబాబు స్మారక తపాలా బిళ్లలను విడుదల చేశారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. భగవాన్ నడిచిన ఈ పుణ్యభూమిలో ఆయన శత జయంతి వేడుకలు జరుపుకోవడం అదృష్టమని అన్నారు. "లవ్ ఆల్, సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్" అనేది సత్యసాయి చూపిన మార్గమని, విశ్వశాంతి, సకల జనుల సంతోషం అనే ఉన్నత భావనతో ఆయన జీవించారని గుర్తుచేశారు. "మానవ సేవే మాధవ సేవ" అని కేవలం బోధించడమే కాకుండా, దాన్ని ఆచరించి ఫలితాలు చూపించిన మహనీయుడు బాబా అని పేర్కొన్నారు. ప్రేమ ఒక్కటే మతమని, హృదయం ఒక్కటే భాష అని, మానవత్వమే కులమని చాటిచెప్పారని, ఆయన బోధనలతో నాస్తికులను సైతం ఆధ్యాత్మికత వైపు నడిపించారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల ప్రజలను తన మనో్ర్శనంతో ప్రభావితం చేశారని అన్నారు.

బాబాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు, భక్తులను ఆయన ఎంతో ప్రేమగా 'బంగారూ' అని పిలిచే పిలుపు ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. సత్యసాయి ట్రస్ట్ కార్యక్రమాలపై బాబా పలుమార్లు తనతో చర్చించారని నాటి స్మృతులను నెమరువేసుకున్నారు. విలువలతో కూడిన విద్యను 1వ తరగతి నుంచి ఉన్నత విద్య వరకు ఉచితంగా అందించిన ఘనత సత్యసాయిదని అన్నారు. నేడు 102 సత్యసాయి విద్యాలయాల ద్వారా సుమారు 60,000 మంది విద్యార్థులు ఉత్తమ విద్యను పొందుతున్నారని వివరించారు.

అదేవిధంగా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, జనరల్ ఆసుపత్రులు, మొబైల్ క్లినిక్‌ల ద్వారా ప్రతిరోజూ వేలాది మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చడానికి ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టైనా ప్రాజెక్టును పూర్తి చేయాలని బాబా సంకల్పించారని చంద్రబాబు ఓ ముఖ్యమైన విషయాన్ని గుర్తుచేశారు. ఈ విషయం తెలిసిన భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కోట్లాది రూపాయల విరాళాలు ఇచ్చారని, దీంతో రూ.550 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లోని 1600 గ్రామాలకు, 30 లక్షల మందికి పైగా ప్రజలకు తాగునీరు అందిందని వివరించారు.

చెన్నై తాగునీటి పథకం ఆధునికీకరణకు రూ.250 కోట్లు వెచ్చించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని, ఆయన స్ఫూర్తిని, చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చంద్రబాబు పిలుపునిచ్చారు.

**సత్యసాయి ఒక అరుదైన ఆధ్యాత్మిక శక్తి: పవన్ కల్యాణ్**

ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్యసాయి బాబాను 'ప్రపంచానికి వెలుగులిచ్చే అరుదైన ఆధ్యాత్మిక శక్తి'గా అభివర్ణించారు. అనంతపురం జిల్లాలో ఆయన జన్మించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని తెలిపారు. విదేశాల్లో సైతం సత్యసాయికి లక్షలాది మంది భక్తులు ఉండటం గర్వకారణమన్నారు. ప్రభుత్వాలు ఆలోచించకముందే జల్‌జీవన్ మిషన్ తరహాలో సామాన్యులకు తాగునీరు అందించిన మహనీయుడని కొనియాడారు. సచిన్ తెందూల్కర్ వంటి ప్రముఖులతో పాటు ఎందరో ఐఏఎస్ అధికారులు సైతం ఆయన ప్రభావానికి లోనయ్యారని గుర్తుచేశారు. సత్యసాయి బాబా స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# ఎన్‌కౌంటర్ భయం ఉన్న మావోయిస్టులు 2026 మార్చి లోపల లొంగిపోండి

ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టులపై ఎన్‌కౌంటర్లు కొనసాగుతున్నాయి. తాజాగా ఈ ఉదయం అల్లూరి జిల్లాలోని ఏజెన్సీలో ప్రాంతంలో ఉన్న జియ్యమ్మవలసలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించినట్లు ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా ధ్రువీకరించారు. మృతుల్లో కీలక నేతలు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం అందిందని, పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్న నేపథ్యంలో ఆయన కీలక ప్రకటన చేశారు. మావోయిస్టులు లొంగిపోవడానికి వస్తే స్వాగతిస్తామని మహేశ్ చంద్ర లడ్డా స్పష్టం చేశారు. "ఆపరేషన్ కగార్"ను 2026 మార్చి నాటికి ముగిస్తామని, ఈలోగా ఎన్‌కౌంటర్ భయం ఉన్నవారు మీడియా ద్వారా అయినా లొంగిపోవచ్చని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామని, లొంగిపోయిన వారిలో ఎవరినీ ఎన్‌కౌంటర్ చేయలేదని భరోసా ఇచ్చారు. ఇంకా ఎవరైనా మావోయిస్టులు ఉంటే పోలీసుల ఎదుట లొంగిపోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా, నిన్న రంపచోడవరంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టుల మృతదేహాలు ప్రస్తుతం

అక్కడి ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్నాయి. కాకినాడ, విశాఖపట్నం నుంచి ఫోరెన్సిక్ బృందాలు పోస్టుమార్టం నిర్వహించనున్నాయని, అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రి వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు.

# అన్నదాత అభివృద్ధికి పంచసూత్రాలు

- మొదటి పేజి తరువాయి

కూడా అదే స్థాయిలో గుర్తింపు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో నిర్వహించిన 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బటన్ నొక్కి 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.7 వేల చొప్పున మొత్తం రూ.3,135 కోట్లను జమ చేశారు. అనంతరం 'రచ్చబండ' కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ.. "రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా, ఇచ్చిన మాటకు కట్టుబడి నిధులు విడుదల చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకంలో భాగంగా ఈ ఏడాది ఆగస్టులో తొలి విడతగా రూ.3,175 కోట్లు జమ చేశాం. ఇప్పుడు రెండో విడతతో కలిపి మొత్తం రూ.6,310 కోట్లను అన్నదాతలకు అందించాం. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా విధ్వంసానికి గురైంది. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. రైతు సంక్షేమంపై మా చిత్తశుద్ధికి ఈ నిధుల విడుదలే నిదర్శనం" అని చంద్రబాబు అన్నారు.

**పంచ సూత్రాలతో వ్యవసాయ ప్రగతి**

వ్యవసాయ రంగం అభివృద్ధికి తన ప్రభుత్వం ఐదు కీలక సూత్రాలతో పనిచేస్తోందని చంద్రబాబు వివరించారు. "నీటి భద్రత, ప్రకృతి సేద్యం, టెక్నాలజీ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ సహాయం అనే పంచ సూత్రాలతో రైతే రాజుగా ఉండే రాష్ట్రాన్ని నిర్మిస్తాం," అని తెలిపారు.

1. నీటి భద్రత: "నీరు సమృద్ధిగా ఉన్నచోటే అభివృద్ధి సాధ్యం. రాయలసీమ కష్టాలు నాకు తెలుసు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చి ప్రతి ఎకరాకు నీరివ్వాలన్నదే నా సంకల్పం. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు, హంద్రీనీవా ద్వారా రాయలసీమకు నీరందించాం. సముద్రంలోకి వృథాగా పోయే గోదావరి జలాలను సీమకు తరలించి జలాశయాలు నింపాం. భూగర్భ జలాలు పెంచడం వల్ల ఒకప్పుడు 100 అడుగుల లోతులో ఉన్న నీరు, ఇప్పుడు 7.3 మీటర్లకే అందుబాటులోకి వచ్చింది. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉండటం వల్లే ఇది సాధ్యమైంది" అని సీఎం వివరించారు. 2. ప్రకృతి సేద్యం: "ప్రపంచవ్యాప్తంగా ఆర్గానిక్ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. రైతులు రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించి ప్రకృతి సేద్యం వైపు మళ్లాలి. రాష్ట్రంలో ఇప్పటికే 12 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం జరుగుతుండగా, మరో 6 లక్షల ఎకరాలను దీని పరిధిలోకి తెస్తున్నాం. దేశంలోనే 18 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేసే ఏకైక రాష్ట్రంగా ఏపీ నిలవబోతోంది. పంజాబ్‌లో అధిక ఎరువుల వాడకంతో ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఆ పరిస్థితి మనకు రాకూడదు" అని హితవు పలికారు. 3. టెక్నాలజీ వినియోగం (అగ్రిటెక్): "సాగులో డ్రోన్లు, శాటిలైట్ల వినియోగాన్ని పెంచుతాం. రాయలసీమలో డ్రోన్, స్పేస్ సిటీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా భూసార పరీక్షలు,

వాతావరణ మార్పులు, పంటల డిమాండ్ వంటి వివరాలను రైతులకు అందిస్తాం. టెక్నాలజీతో పెట్టుబడి వ్యయం తగ్గుతుంది, ఆదాయం పెరుగుతుంది. డ్రిప్ ఇరిగేషన్‌కు ఎస్సీ, ఎస్టీలకు 100%, రాయలసీమ-ప్రకాశం జిల్లాల్లో 90%, కోస్తాలో 70% సబ్సిడీని పునరుద్ధరించాం" అని తెలిపారు.

4. ఫుడ్ ప్రాసెసింగ్: "రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తున్నాం. సీఐఐ సదస్సులో రూ.13 వేల కోట్ల పెట్టుబడులతో 38 పరిశ్రమలకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా, కోస్తాను ఆక్వా హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. అరకు కాఫీ నుంచి కోనసీమ కొబ్బరి వరకు అన్ని ఉత్పత్తులకు ప్రపంచస్థాయి గుర్తింపు తెస్తాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

5. ప్రభుత్వ సహాయం: "విపత్తులు సంభవించినప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా రైతులను ఆదుకుంటాం. కూటమి ప్రభుత్వం వచ్చాక విపత్తుల నష్టపరిహారంగా రూ.310 కోట్లు చెల్లించాం. మొంథా తుఫాను నష్టపరిహారాన్ని కూడా త్వరలోనే అందిస్తాం. రూ.15,955 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోనే డబ్బులు చెల్లిస్తున్నాం" అని తెలిపారు.

**అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లు**

"గత ఐదేళ్ల విధ్వంస పాలనకు చరమగీతం పాడి ప్రజలకు స్వేచ్ఛనిచ్చాం. తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలతో పాటు, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో రాష్ట్ర పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి కుటుంబ ఆస్తుల జప్తు...

- మొదటి పేజి తరువాయి

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు ఆయన కుమారులు మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి, కేవీఎస్ ఇన్‌ఫ్రా ఎండీ చెవిరెడ్డి లక్ష్మి పేరిట ఉన్న చర, స్థిరాస్తులన్నింటినీ జప్తు చేయాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని భూములు, ఇతర ఆస్తులు ఈ జాబితాలో ఉన్నాయి. మద్యం కుంభకోణం ద్వారా చెవిరెడ్డి కుటుంబం అక్రమ మార్గాల్లో భారీగా ఆస్తులు కూడబెట్టిందని సిట్ తన విచారణలో గుర్తించింది. సుమారు రూ. 54.87 కోట్ల నల్లధనాన్ని అధికార అండతో భూ లావాదేవీల ద్వారా మళ్లించినట్టు సిట్ నిర్ధారించింది. ఈ మేరకు సిట్ చేసిన విజ్ఞప్తి ఆధారంగా హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ అవినీతి నిరోధక చట్టం కింద ఈ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి చర్యలు చేపట్టాలని డీజీపీని ప్రభుత్వం ఆదేశించింది.

## జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం

- మొదటి పేజి తరువాయి

మాట్లాడుతూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై నాయకులు దృష్టి సారించాలన్నారు. కార్యకర్తల సమీకరణ ద్వారా పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలను ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, వీర మహిళ చైర్మన్ కావ్య, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మాహుతి దాడి అమరత్వం కాదు, ఘోర పాపం

ఆత్మాహుతి దాడిని "అమరత్వం"గా అభివర్ణిస్తూ ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ ఉన్-నబీ చేసిన వ్యాఖ్యలను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఇస్లాంలో ఆత్మాహుతి (ఆత్మహత్య) 'హరామ్' (నిషిద్ధం) అని, అమాయకులను చంపడం ఘోరమైన పాపమని ఆయన స్పష్టం చేశారు. ఇది ఉగ్రవాదమే తప్ప మరేమీ కాదని తేల్చి చెప్పారు. ఈ మేరకు ఒవైసీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ నబీ ఆత్మాహుతి దాడిని సమర్థిస్తున్న పాత వీడియో ఒకటి ప్రచారంలో ఉంది. ఇస్లాంలో ఆత్మహత్య నిషిద్ధం, అమాయకులను చంపడం మహా పాపం. ఇవి దేశ చట్టాలకు కూడా విరుద్ధం. దీన్ని తప్పుగా అర్థం చేసుకోవడానికి ఏమీ లేదు. ఇది కచ్చితంగా ఉగ్రవాదమే" అని పేర్కొన్నారు. అదే సమయంలో, దేశ రాజధాని సమీపంలో భారీగా పేలుడు పదార్థాలు దొరకడం, కొత్త ఉగ్రవాద ముఠా వెలుగు చూడటంపై ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "గత ఆరు నెలల్లో కశ్మీర్‌లో స్థానికంగా ఎవరూ ఉగ్రవాద సంస్థల్లో చేరలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటుకు హామీ ఇచ్చారు. మరి ఈ ముఠా ఎక్కడి నుంచి వచ్చింది? ఈ వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారు?" అని నిలదీశారు. ఇటీవల వైరల్ అయిన వీడియోలో, వృత్తిరీత్యా డాక్టర్ అయిన ఉమర్, ఆత్మాహుతి దాడిని 'షహీద్ ఆపరేషన్' (అమరవీరుల చర్య)గా అభివర్ణించాడు. అయితే, అతని వాదనను పలువురు ముస్లిం ప్రముఖులు కూడా ఖండిస్తున్నారు. జమ్మూకశ్మీర్ విద్యార్థి సంఘం జాతీయ కన్వీనర్ నాసిర్ ఖుహెమీ మాట్లాడుతూ.. "ఇస్లాంలో ఆత్మహత్యే హరామ్ అయినప్పుడు, ఆత్మాహుతి దాడి అంతకంటే పెద్ద పాపం. ఇస్లామిక్ బోధనలు ఎట్టి పరిస్థితుల్లోనూ పౌరులను లక్ష్యంగా చేసుకోవడానికి అనుమతించవు" అని స్పష్టం చేశారు.

# బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు

ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా నితీశ్ కుమార్ ఎన్నికయ్యారు. ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు నితీశ్‌ను కూటమి నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరికాసేపట్లో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన లేఖ సమర్పించనున్నారు. నితీశ్ కుమార్ రేపు పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. పాట్నాలోని గాంధీ మైదానంలో ఆయన ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200కు పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఎన్డీయే కూటమిలో భాగమైన బీజేపీ 89 స్థానాల్లో, జేడీయూ 85 స్థానాల్లో, ఎల్జేపీ (పాశ్వాన్) 19 స్థానాల్లో గెలుపొందాయి. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ ఈ ఎన్నికల్లో పరాజయం పాలైంది. జేడీయూ 25 స్థానాల్లో గెలుపొంది ప్రతిపక్ష హోదాను నిలబెట్టుకుంది.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా




# "డోంట్ గ్యాస్ ది సౌత్"

- భారత్ నుంచి బలమైన ఆదివాసీ స్వరం
- గ్లోబల్ ఐక్యతా ఉద్యమంలో పాల్గొన్న విశాఖవాసీ సమత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.రవి
- గ్యాస్ విస్తరణకు వ్యతిరేకంగా ఆసియా-ఆఫ్రికా-లాటిన్ అమెరికా ప్రజల గొంతుక




**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం 19:**గ్లోబల్ సౌత్ దేశాల్లో జరుగుతున్న భారీ గ్యాస్ ప్రాజెక్టులను నిలువరించాలని డిమాండ్ చేస్తూ,ఆసియా,ఆఫ్రికా,లాటిన్ అమెరికా ఖండాల్లో వేలాదిమంది ప్రజలు నవంబర్ 19న రోడ్డెక్కారు. డోంట్ గ్యాస్ ది సౌత్ నినాదాలతో జరిగిన ఈ ప్రపంచవ్యాప్త నిరసన కార్యక్రమాల నేపథ్యంలో బ్రెజిల్ దేశంలోని బెలెంలో జరగబోతున్న కాప్-30 వాతావరణ సదస్సులో ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలి అనే ఆకాంక్షతో ఈ ప్రదర్శనలు జరిగాయి. కాప్%-%30వ క్లైమెట్ ఛేంజ్ సదస్సుకు భారత్ నుంచి విశాఖనగరానికి చెందిన సమత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,మైన్స్ మినరల్ అండ్ పీపుల్స్ (ఎంఎంఅండ్‌పీ) జాతీయ చైర్‌పర్సన్ రెబ్బాప్రగడ రవి హాజరై అక్కడ జరుగుతున్న గ్లోబల్ ఐక్యతా ఉద్యమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారత్‌లోని తూర్పు తీర ప్రాంత ఆదివాసీ సమాజాల తరపున,మైన్స్,మినరల్స్అండ్ పీపుల్-(ఎంఎంఅండ్‌పీ)చైర్‌పర్సన్ రవి రెబ్బప్రగడ మాట్లాడారు.భారత్‌లో నివసిస్తున్న ఆదివాసీ,మత్స్యకార ప్రజలు తరతరాలుగా భూమితో, సముద్రంతో ఐక్యతగా జీవిస్తున్నారని,కానీ పెరుగుతున్న గ్యాస్ విస్తరణ అక్కడ తీర ప్రాంతాల ప్రజలు,మత్స్యకారుల జీవనోపాధి,జీవన విధానాలను తీవ్రంగా గాయపరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తద్వారా భూమి,గాలి,నీరు,అడవులు కలుషితమవుతున్నాయని తెలియజేశారు. సముద్ర మట్టం పెరుగుదల,వాతావరణ మార్పుల నడుమ భారత్‌లో తీర ప్రాంతాల ప్రజల మనుగడ దెబ్బతింటోందని వివరించారు.గ్యాస్ అభివృద్ధి కాదు ఒక విధ్వంసక చర్య అని పేర్కొన్నారు. భారత భవిష్యత్తును కాపాడాలంటే,ఆదివాసీ భూములను ఫాసిల్ ఇంధన కంపెనీలకు తాకట్టు పెట్టడం వెంటనే ఆపాలని అని పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల్లో,ముఖ్యంగా తీరప్రాంతాల్లో ర్యాలీలు,మానవ హారాలు,సమావేశాలు జరిగాయనానరు. ఈ ఉద్యమంలో ఆదివాసీలు,మత్స్యకారులు,ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులైన ప్రభావిత ప్రాంతాల ప్రజలు భారీగా పాల్గొన్నారని తెలిపారు.బ్రెజిల్ దేశంలోని బెలెంలో జరగబోతున్న కాప్-30 వాతావరణ సదస్సుప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న వాతావరణ న్యాయ పోరాటానికి ప్రతీక.గ్లోబల్ సౌత్ భవిష్యత్తు కోసం, భూమి,సముద్రాల రక్షణ కోసం ప్రజల స్వరం మరింత బలంగా మారుతోంది.దీనిపై పలు ప్రపంచ దేశాలు భారత్‌కు విశేష స్పందన తెలియజేశాయని రవి రెబ్బాప్రగడ తెలిపారు.ఈ గ్లోబల్ సౌత్ ఉద్యమ సదస్సులో అంతర్జాతీయంగా పలు డిమాండ్లు ప్రవేశ పెటారన్నారు.గ్లోబల్ సౌత్‌లో అన్ని కొత్త గ్యాస్ మరియు ఎల్ఎన్జీ ప్రాజెక్టులను తక్షణం రద్దు చేయాలి,ఫాసిల్ ఇంధన సబ్సిడీలను రద్దు చేసి,100శాతం ప్రజాకేంద్రీకృత పునర్వినియోగ శక్తికి పెట్టుబడులు మళ్లించాలి,కాప్-30లో గ్లోబల్ సౌత్ ప్రజల గొంతుకలు వినిపించేలా అంతర్జాతీయ సమాజం చర్యలు తీసుకోవాలని కోరుతూ డిమాండ్ చేసినట్లు రవి తెలిపారు.

## ఘనంగా అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం




**పద్మనాభం, పెన్ పవర్, నవంబర్ 19 :**పద్మనాభ మండలంలోని అనంత పద్మనాభ స్వామి ఆలయంలో బుధవారం జరిగిన దీపోత్సవం పండుగను భక్తులు విశేషంగా ఆనందించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ కె. ఆనందరావు తమ సిబ్బందితో కలిసి ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.దీపోత్సవం కోసం భారీ సంఖ్యలో భక్తులు ఆలయాన్ని సంద ర్శించగా, వారికి ఎటువంటి అసౌకర్యం కలగ కుండా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేశా రు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి శ్యామల మరి యు తో సిబ్బంది, మండల అధికారులుసమన్వయం తో సేవలు అందిస్తూ కార్యక్రమాన్ని విజయవం తం చేశారు.భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేయడంతో పాటు భద్రతా బందోబస్తు కూడా బలపరచినట్టు అధికారులు తెలిపారు.
దీపోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం నిండా భక్తి శ్రద్ధలు వెల్లివిరిసిన వేళ, కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## కోటి సంతకాల సేకరణతో ప్రజలకు చేరువవుతున్న వైసిపి





**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు19:**జీవీఎంసీ 13 వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకటేష్ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ వద్ద వాకర్ అసోసియేషన్ సభ్యులకు మరియు వాకర్స్ కు,ఏ ఎస్ ఆర్ నగర్ ప్రాంతాలలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకంగా ప్రజాభిప్రాయ తెలిపే కోటి సంతకాల సేకరణ బుధవారం చేపట్టారు. కార్యక్రమంలో సాగరిక. వరలక్ష్మి.మంగరాజు.ప్రసంగి వాసు.బాబురావు.గోవిందు దుర్గారావు.రాము.శ్రీనివాస్. కృష్ణంరాజు.బేగం.సురేష్. పోలరావు.భాగ్యరాజు.విమల కొండమ్మ.పుణ్యవతి.జానకి. దేవి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదం


- కాలి బూడిదైన బట్టలు విలువైన వస్తువులు
- ప్రమాద సమయంలో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రమాదం



**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు19:** జీవీఎంసీ జోన్ తూ పరిధి 12 వ వార్డు బీ.సీ కాలనీ లో కొండేటి ఈశ్వరరావు లక్ష్మి దంపతులు నివాసం ఉంటున్నారు, వీరిద్దరూ ప్రైవేట్ జాబ్ చేస్తున్నారు బుధవారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో సామాగ్రి అంతా కాలి బూడిదయ్యింది. అగ్నిప్రమాదం సంబంధించిన సమయంలో ఇంటిలో ఎవ్వరు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని,చుట్టుపక్కల వాళ్ళు చూసి టిడిపి నాయకులు ముగడ రాజారావుకు తెలియపరచారు.విషయం తెలుసుకున్న ఆయన అధికారులకుతెలియపరిచారు. స్థానిక నాయకులు సహకారంతో మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు.జరిగిన సంఘటనను స్థానిక తాసిల్దార్ కు తెలియపరచగా స్పందించిన ఆయన వీఆర్వోను సంఘటనా స్థలానికి పంపించారు, అగ్నిమాపక సిబ్బంది,విద్యుత్ శాఖ సిబ్బంది విచారణ చేపట్టారు.

## కోటి దీపాల మహోత్సవంలో భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త చిన్న శ్రీను సిరమ్మ





**బిమిలి, పెన్ పవర్, నవంబర్ 19 :**పద్మనాభం గ్రామంలో కొలువై ఉన్న అనంత పద్మనాభ స్వామి కొండ మెట్టు పంక్తి కోటి దీపోత్సవ మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను తన కుమార్తె సిర మ్మతో కలిసి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.చిన్న శ్రీను,సిరమ్మలు స్వామివారి కొండ మెట్టు పంక్తికి దీపం వెలిగించి భక్తులతో కలిసి సాగిన ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అనంత పద్మనాభస్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపం డితుల ఆశీర్వాదం పొందారు.
ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కెవివి సూర్యనారాయణ రాజు,పద్మనాభం ఎంపీపీ కంటుభుక్త రాంబాబు,భీమిలి మండల పార్టీ అధ్యక్షులు గాడు శ్రీను,
చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు,స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# గిరిజన రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వ సమగ్ర దృష్టి - 2025-26 కాఫీ కొనుగోలు ధరలను ప్రకటించిన GCC చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్




**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 19:**
రాజ్యంలో రైతు, ముఖ్యంగా గిరిజన రైతు అభివృద్ధిని ముఖ్యం చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో విశ్వాసం పెంచుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి విజన్, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ప్రజాప్రతినిధిత్వం, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారి ఆధునిక పరిపాలనా దృక్పథం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి గారి కట్టుబాటుఈ మొత్తం నాయకత్వం కలిసి గిరిజన ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధికి దారితీస్తోంది.

ఈ దిశగా గిరిజన రైతుల బలహీనతలను పరిగణనలోకి తీసుకుని, గిరిజన సహకార సంస్థ (%+జజ%) 2025–26 కాఫీ సీజన్‌కు కొనుగోలు ధరలను అధికారికంగా ప్రకటించింది. అటవీ ప్రాంతాల్లో కాఫీ సాగు మీద ఆధారపడిన వేలాది గిరిజన కుటుంబాలకు ఈ నిర్ణయం పెద్ద ఊరటనిచ్చింది.

%+జజ% చైర్మన్ శ్రీ కిడారి శ్రావణ్ కుమార్ గారు మాట్లాడుతూ "సీఎం చంద్రబాబు గారి స్పష్టమైన మార్గదర్శకత్వంలో మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి రైతు పక్షపాత దృష్టితోనే ఈ కొనుగోలు ధరలను నిర్ణయించగలిగాం. గిరిజన రైతుల కోసం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి గారు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రభుత్వం మాటలు కాదుచర్యలతో రైతుకు న్యాయం చేస్తోంది" అన్నారు.

2025–26 కాఫీ కొనుగోలు ధరలు (%+జజ):
అరబికా పార్చిమెంట్ – రూ. 450/– కిలోకు
అరబికా చెర్రీ – రూ. 270/– కిలోకు
రోబస్టా చెర్రీ – రూ. 170/– కిలోకు

కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత గిరిజన ప్రాంతాల్లో పారదర్శక వ్యవసాయ విధానాల అమలు వేగవంతమైంది. మధ్యవర్తుల జోక్యాన్ని తగ్గించడం, రైతుకు నేరుగా లాభం చేరేలా వ్యవస్థను బలోపేతం చేయడంఇవి అన్నీ సీఎం చంద్రబాబు గారి పాలనలో సాధ్యమవుతున్నాయని ప్రజలు భావిస్తున్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి రైతు అనుసంధానం, మంత్రి లోకేష్ గారి డిజిటలైజేషన్ చర్యలు, మంత్రి సంధ్యారాణి గారి గిరిజనాభివృద్ధి పై నిబద్ధతఇవి అన్నీ కలిసి గిరిజన రైతుల జీవితంలో సానుకూల మార్పులు తీసుకొస్తున్నాయి.

ఈ నేపథ్యంలో %+జజ% తీసుకున్న కాఫీ కొనుగోలు నిర్ణయం గిరిజన రైతుల స్థిరత్వం, భరోసా కోసం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తుంది.

గిరిజన రైతులు ఏజెన్సీ ప్రాంతాల్లో నేరుగా %+జజ% కేంద్రాల్లో తమ కాఫీని విక్రయించడం ద్వారా మధ్యవర్తుల దోపిడీ పూర్తిగా తగ్గుతుందని అధికారులు తెలిపారు. గిరిజన రైతుల ఆదాయం పెంచడం, సరైన ధరకు పంట కొనుగోలు చేయడం, మార్కెట్ లో స్థిరత్వం ఇవ్వడంఇవి కూటమి ప్రభుత్వ గిరిజనాభివృద్ధి పట్ల ఉన్న నిజమైన నిబద్ధతకు నిదర్శనం అని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

కాఫీ కొనుగోలు మరియు ఇతర వివరాల కోసం రైతులు తమ సంబంధిత %+జజ% కేంద్రాలను సంప్రదించవచ్చు.

హెల్ప్‌లైన్: 7013070990.

## గొడిచింత గ్రామంలో డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన

జడ్పీటీసీ నిధులతో 3 లక్షల రూపాయల వ్యయంతో 75 మీటర్ల డ్రైనేజ్ నిర్మాణం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం, రింతాడ పంచాయితీ, గొడిచింత గ్రామంలో
గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గొడిచింత గ్రామంలో జడ్పీటీసీ నిధులతో మంజూరు చేసిన డ్రైనేజ్ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన నిర్వహించారు. గ్రామంలో మొత్తం 75 మీటర్ల పొడవులో రూ. 3 లక్షల అంచనాతో డ్రైనేజ్ నిర్మాణం చేపట్టనున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పొత్తురు కొండల రావు,జనసేన నాయకుడు కొయ్యం ఇమ్మానుయేల్ (సిద్ధు),గబులంగి గణేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని డ్రైనేజ్‌ను మంజూరు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వీరిలో టీడీపీ ప్రధాన కార్యదర్శి జీకే వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మొట్టడం శరభన్నదొర, టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ వాడేలా పాండురాజు, నాయకులు సాగిన బ్రాహ్మజీ పాడల్, కొర్ర రాజు,గుండ్ల రఘువంశి, పాంగి శ్రీను,సాగిన భీమేష్ పాడల్.టీడీపీ సీనియర్ నాయకులు గబ్రియేల్, బూడిద సోమలింగం.వైసీపీ నాయకులు అరుణ్ కుమార్, బాబీ,బొబ్బిలి వెంకట్రావు.వార్డ్ మెంబర్ కొయ్యం లక్ష్మణరావు, కొయ్యం రాంబాబు, సత్యారావు, సతీష్, ధనర్జున్, శివాజీ దార బాబు గ్రామస్తులు, మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాన్ని శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో డ్రైనేజ్ సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించబడతాయనే ఆశాభావం ప్రజలు వ్యక్తం చేశారు.

## కూటమి ప్రభుత్వానికి రుణపడి వుంటా -నూకరాజు




**గాజువాక: పెన్ పవర్, నవంబర్ 19:**ఆంధ్రప్రదేశ్ సగర వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు గాజువాక శాసనసభ్యుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నూకరాజు. మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుర్రం నూకరాజు మాట్లాడుతూ నమ్మకంతో రాష్ట్ర సగర వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు కృతజ్ఞతుడనై తెలుగుదేశం పార్టీకి,ఆంధ్రప్రదేశ్ సగరుల అభివృద్ధి కొరకు మరింత ఉత్సాహంతో పనిచేస్తానని హామీయిచ్చారు. తనకు పదవి ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,గాజువాక నియోజవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు సగర సాధికారిక కన్వీనర్ బోయిన శ్రీనివాసరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దోనాద్రి అప్పలనాయుడు, లోవ బాబు,గాజువాక నియోజకవర్గం మహిళా ఉపాధ్యక్షురాలు గుర్రాల రుక్మిణి,గాజువాక నియోజవర్గం తెలుగు యువత కార్యదర్శి గుర్రాల తేజ, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నక్క వరప్రసాద్, నక్క గోవిందు, 71 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రేజాకుల అన్నవరం, రేజాకుల సత్తిబాబు,పెనుగొండ ఆంజనేయులు, సాదరబోయిన రాంబాబు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ పనితీరును పర్యవేక్షిస్తున్న టిడిపి శ్రేణులు

**గాజువాక :పెన్ పవర్, నవంబర్ 19**





పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం లో వుడా రోడ్డు లో ఉన్న అన్న క్యాంటీన్ పేద ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారంగా మాట నిలబెట్టుకుని 5 రూపాయలకే రోజుకి మూడు పూటలు పేదవాడు కడుపు నింపే పథకం అన్న క్యాంటీన్ ఎంతో నాణ్యత, శుభ్రత, తో ప్రతిరోజు ఈ పథకం జరుగుతున్న పనితీరు ను,భోజనం చేస్తున్నా ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు . సంతోషంతో, వ్యక్తం చేస్తూ అన్నా క్యాంటీన్ పథకం పేదవాడు కడుపు నింపే పథకం అందరికీ ప్రతిరోజు నాణ్యతవైన, భోజనంతో కడుపు నింపుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, గాజువాక ముద్దుబిడ్డ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . 73వార్డ్ అధ్యక్షుడు సింగూరి అనంత్ 66వార్డ్ అధ్యక్షుడు గోమాడ వాసు, సీనియర్ తెలుగుదేశం నాయకుడు ట్రెజరర్ లక్ష్మణరావు, వార్డు మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ భాష, పాల్గొని భోజనం చేస్తున్న వారితో ఉంటూ అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్స్ పంపిణీ



**కూర్మాన పాలెం :పెన్ పవర్, నవంబర్ 19:**పారిశ్రామిక ప్రాంతం గాజువాక 86వ వార్డు రాజీవ్ నగర్ పారిశుద్ధ్య కార్మికుల కార్యాలయంలో జీవీఎంసీ ద్వారా పారిశుద్ధ్యం కార్మికులకు యూనిఫామ్ అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లూరు సూర్యనారాయణ కార్మికులకు హాజరై యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా నల్లూరు సూర్యనారాయణ మాట్లాడుతూ. పారిశుద్ధ్య కార్మికుల సేవకు విలువ కట్టలేమని తల్లి కూడా చేయని పనులు పారిశుద్ధ కార్మికులు చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో కష్టపడి పని చేసే వాళ్లను ఎప్పుడు గౌరవిస్తుందని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఎల్లప్పుడూ అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు క్లస్టర్ ఇంచార్జి వేగుంట శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బొడ్డెడ జగదీశ్, సెక్రటరీ రాయుడు నాగేశ్వరావు, బూత్ ఇంచార్జి రమణ, వార్డు సీనియర్ నాయకులు నాయుడు, కొలుసు వీరబాద్రరావు, వార్డు శానటరీ ఇన్స్పెక్టర్ సంతోష్ మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## జనాభా లెక్కలు 2027 ప్రీ-టెస్ట్ పరిశీలనలో కేంద్ర అధికారి డాక్టర్ వి.వి.ఎల్.ఎన్. శర్మ





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 19:**2027 జనాభా లెక్కల కోసం జరుగుతున్న ప్రీ–టెస్ట్ కార్యక్రమాన్ని కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ (మ్యాప్)డాక్టర్. వి.వి.ఎల్.ఎన్. శర్మ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన జి.కె. వీధి మండలంలోని రింతాడ పంచాయతీ నూతిబంద గ్రామంలో పర్యటించారు. గ్రామంలో గణనదారులు, పర్యవేక్షకులు మరియు స్థానిక ప్రజలతో మాట్లాడిన డాక్టర్. శర్మ, ప్రశ్నాపత్రంపై అవగాహన, గణన విధానాలు, అలాగే క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రీ–టెస్ట్ ద్వారా గుర్తించిన లోపాలు ప్రధాన జనాభా లెక్కల సమయంలో పునరావృతం కాకుండా ముందుగానే సవరించేందుకు ఈ సూచనలు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.మధ్యాహ్నం నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో డాక్టర్ శర్మ పాడేరు ఆర్‌డీఓ ఎంవిఎస్ లోకేశ్వరరావు, తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు ఏడీ సర్వే అధికారులు, మండల సర్వేయర్లు మరియు గ్రామ సర్వేయర్లతో కలిసి మ్యాప్‌ల ధృవీకరణ ప్రక్రియను పరిశీలించారు. రెవెన్యూ గ్రామ సరిహద్దులు, నివాస ప్రాంతాలు, భౌగోళిక విభజనలు వంటి అంశాలను సవివరంగా పరిశీలించి, ఏ ప్రాంతం కూడా జనాభా లెక్కల్లో మిస్ కాకుండా చూడాలని ఆదేశించారు.జనాభా లెక్కల ఖచ్చితత్వం కోసం మ్యాపింగ్ అత్యంత కీలకమని డాక్టర్. శర్మ పేర్కొన్నారు. "ప్రతి పరిపాలనా యూనిట్‌కు సరిపడేలా నివాస ప్రాంతాలు మ్యాప్‌లలో నిక్షిప్తం కావాలి. సరైన మ్యాపింగ్ ఉంటేనే లెక్కలు ఖచ్చితంగా వస్తాయి," అని ఆయన అన్నారు.ఈ పర్యటనతో 2027 జనాభా లెక్కల సిద్ధతలో క్షేత్రస్థాయి పనితనం మరింత బలోపేతం కానుందనే నమ్మకం వ్యక్తమవుతోంది.

## రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం-పల్లా





**గాజువాక పెన్ పవర్, నవంబర్ 19:**పెదగంట్యాడ మండలం తహసీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ–పియం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఒక్కొక్కరికి ఏడు వేల రూపాయల చొప్పున గాజువాకలో మొత్తం 493 మందికి 34,54,00 రూపాయల చెక్కు అందజేసిన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ,బిజేపి ఇంచార్జి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు , డిసిసిబి చైర్మన్ కోన తాతారావు , స్థానిక కార్పొరేటర్ పులి లక్ష్మీ బాయ్ తదితరులు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు 3135 కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం ప్రతి రైతుకు సంవత్సరానికి 20 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా 6 వేలు కాగా, మిగిలిన–4 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇస్తున్నామని అన్నారు. బిజేపి తరపున నరసింగరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ 2019 ఫిబ్రవరి 24వ తేదీన యుపిలో పియం కిసాన్ సమ్మాన్ యోజన పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ప్రతి రైతుకు సంవత్సరానికి 6 వేల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గురువారం మధ్యాహ్నం కోయంబత్తూరులో 18 వేల కోట్ల రూపాయలు 9 కోట్ల మంది రైతుల ఖాతాల్లో నేరుగా బటన్ నొక్కి జమ చేశారని తెలిపారు. ఆయొక్క కార్యక్రమాన్ని లైవ్ లో వీక్షించామని తెలిపారు. పియం కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రైతులకు అవసరమైన రుణాలను బ్యాంకు ద్వారా రైతులకు అందజేస్తున్నామని తెలిపారు. ఎరువులు పనిముట్లు యంత్రాలు ట్రాక్టర్లు కొనుగోలు చేసి దపదపాలుగా రుణం తిరిగి తీర్చుకునే సదుపాయం ప్రధాని మోదీ కల్పించారని అన్నారు.కార్యక్రమంలో పెదగంట్యాడ మండలం తహసీల్దార్ అమల,వ్యవసాయ శాఖ అధికారులు,నాయకులు పులి రమణారెడ్డి, ములకలపల్లి ప్రకాష్, వరలక్ష్మి, అనిత,పెంటారావు,పెంటిరాజు,వంశీ,పరదేశి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ 108వ జయంతి ఉత్సవాలు



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 19 :-** చింతపల్లి మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గెమ్మెలి రామచందర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిథులు హాజరయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసీ సెల్ చైర్మన్ రీమల నవభారత్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి కంకిపాటి వీరన్న పడల్ (బాబులు), యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర సూరిబాబు, జిల్లా కార్యదర్శి లకే రమణతో పాటు శెట్టి ప్రసాద్, వంతల బాబురావు, కొర్ర రాంబాబు, కొర్ర నాగేశ్, కాకరి నూకరాజు, చిరంజీవి, వంతల అప్పలస్వామి, సాగిన వెంకటరమణ, కుర్జి నానాజీ తదితర నాయకులు పాల్గొన్నారు.జయంతి సభ అనంతరం మండల కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో బరిలోకి దిగేందుకు సిద్ధమైందని నాయకులు తెలిపారు. మండలంలోని ప్రతి పంచాయతీకి అభ్యర్థులను సిద్ధం చేసే ప్రక్రియను ప్రారంభించాలనీ, కార్యకర్తలు, నాయకులు ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.

## మార్గశిర మాసోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

భక్తుల సౌకర్యమే ప్రాధాన్యం: ఈఓ కె. శోభారాణి






**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 19 :**పాత నగరం బురుజుపేటలో వెలసిన శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో మార్గశిర మాసోత్సవాలను నవంబర్ 21 నుంచి డిసెం బర్ 19 వరకు సంప్రదాయబద్ధంగా నిర్వహిం చడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ ఈవో కె. శోభారాణి తెలిపారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన మార్పులు, అభివృద్ధి పనులు చేపట్టామని ఆమె పేర్కొన్నారు.అన్నప్రసాద భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఈఓ శోభారాణి మాట్లాడారు. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సూచనల మేరకు ఆలయ ప్రాంగణంలో పలు సంస్కరణలు చేపట్టినట్లు వివరించారు. ప్రసాద కౌంటర్ సమీపంలోని సంపును మార్చడం, ఆర్చ్ గేటును ముందుకు జరపడం, ఆశీర్వచన మండపం వద్ద మార్పులు చేయడం, సీసీ రోడ్లు వేయించడం, గోతులు పూడ్చడం, డ్రెయిన్ల శుభ్రత వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశామని, సాధారణ భక్తుల క్యూలోకి వీఐపీల లైన్ కలవకుండా అదనపు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దర్శనాలకు సంబం ధించిన సమాచారం ప్రజలకు త్వరగా చేరేలా లైవ్ లింక్ ద్వారా ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు కూడా చేస్తున్నామని చెప్పారు.వైదిక పూజా క్రతువులతో పాటు నవంబర్ 21వ తేదీ ఉదయం 8.40 గంటలకు మాసోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. డిసెంబర్ 7వ తేదీన వేదసభ, అర్చక సదస్సుబీ డిసెంబర్ 13వ తేదీన సాయంత్రం 4 గంటలకు రథయాత్ర డిసెం బర్ 18న మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదానం, అదేరోజు సాయంత్రం సహస్ర ఘటా భిషేకం వంటి వైదిక కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు వివరించారు.మండపాలు, చలువ పందిళ్లు, తాగునీటి సదుపాయం వంటి భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. భక్తులు దేవస్థా నం సిబ్బంది, వాలంటీర్లకు సహకరించి, ప్రశాం త వాతావరణంలో అమ్మవారి దర?్శనం చేసు కోవాలని ఈఓ శోభారాణి విజ్ఞప్తి చేశారు. అనం తరం ఉత్సవాల పోస్టర్‌ను ఆమె అధికారులు, కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో సమాచార%-%పౌర సంబంధాల శాఖ డీడీ కె. సదారావు, దేవస్థానం ఈఈ వెంక ట రమణ, ఏఈవో రాజేంద్రకుమార్, ఆలయ కమిటీ సభ్యులు, వైదిక కమిటీ సభ్యులు, పురోహితులు పాల్గొన్నారు.

## కాలభైరవుడికి కార్తీక అమావాస్య సందర్భంగా మహాభిషేకం. క్షీరాభిషేకాలు





**గాజువాక: పెన్ పవర్, నవంబర్ 19:**జీవీఎంసీ పరిధి 65వ వార్డు వాంబే కాలనీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కాలభైరవ స్వామికి కార్తీక మాసంలో అమావాస్య సందర్భంగా మహాభిషేకం క్షీరాభిషేకం ప్రత్యేక హోమాలు పూజలు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో జరిపించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈరోజు కార్తీక మాసం అమావాస్య కార్తీక మాసంలో వచ్చే అమావాస్య పితృదేవతలకు అత్యంత ప్రీతిపదమైన అమావాస్య కాలభైరవుడికి అభిషేకం హోమంలు చేయడం జరిగిందని దీనివల్ల మన పితృదేవులకు మన కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు , కలుగుతాయని స్వామివారిని కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని దృఢ సంకల్పంతో స్వామిని పూజిచేసి స్వామివారి కృపకు పాత్రులు అవుతారని అన్నారు. గాజువాక ప్రాంతంలో కాల భైరవ దేవస్థానం నిర్మించడం ఎంతో శు భదాయకమని కొనియాడారు పరిసర ప్రాంత ప్రజలందరూ స్వామివారిని దర్శించుకుని వారి కోరిన కోరికలు తీర్చుకోవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. పూజా కార్యక్రమం రాఘవేంద్ర శర్మ సారిద్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాలనీ భక్తులందరూ పాల్గొన్నారు.

# పద్మనాభంలో ఘనంగా అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం





**పద్మనాభం,పెన్ పవర్, నవంబర్ 18 :**మండల కేంద్రంలోని పద్మనాభం గ్రామంలో వైకుంఠవాసుడు అనంత పద్మనాభ స్వామి వార్షిక దీపోత్సవం బుధవారం ఘనంగా నిర్వ హించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం బహుళ అమావాస్య రోజున నిర్వహించే ఈ దీపోత్సవానికి భక్తులు వేలాదిగా హాజర య్యారు. గతంలో భక్తుల సహకారంతో జరిగే ఈ కార్యక్రమాన్ని గత పది సంవత్సరాలుగా దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

బుధవారం ఉదయం 5 గంటల నుంచి అనంత పద్మనాభ స్వామి ఆలయం, కొండ దిగువన ఉన్న కుంతీ మాధవ స్వామి ఆలయం, కొండ మెట్లు సమీపంలోని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ ఈవో నరసిం హరాజు పర్యవేక్షణలో నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని సింహాచలం, విజయన గరం, శ్రీకాకుళం ప్రాంతాల నుండి పురోహితు లను రప్పించి భక్తులకు నిరంతరంగా పూజలు అందించారు.కొండ మెట్లు మార్గం ఇరువైపులా మట్టి ప్రమిదలు వెలిగించి వత్తులను ఏర్పాటు చేసిన ఈ దీపోత్సవం అత్యంత అందంగా అలరించింది. భక్తులు ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను పొందారు.

సాయంత్రం 4 గంటలకు కుంతీ మాధవ స్వామి ఆలయం వద్ద ఉన్న శ్రీదేవి భూదేవి సమేత అనంత పద్మనాభుని ఉత్సవ మూర్తులను గరుడవాహనంపై ఏర్పాటు చేసి గాలిగోపురం నుండి ప్రధాన రహదారి వరకు ఊరేగింపు చేపట్టారు. వేదమంత్రాల నడుమ తొలి పావంచ వద్ద ప్రతిష్ఠించి ఆలయ ఆచార విధానాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బూత్ వార్డు కమిటీలతోనే విజయానికి బాట : వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 19 :**స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి బూత్, వార్డు, అనుబంధ సంఘాల కమిటీలు పునాది వంటివని దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు. నగరంలోని 27వ వార్డు లో వైఎస్ఆర్సిపి వార్డు అధ్యక్షుడు సర్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కష్టపడే, నిబద్ధత కలిగిన కార్య కర్తలకు ప్రాధాన్యతనిస్తూ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు.పార్టీ అధిష్టానం ఆదే శాల మేరకు ప్రతి వార్డులో కమిటీలు వేగంగా ఏర్పడి, నివేదికలను తక్షణం సమర్పించాలని వాసుపల్లి ఆదేశించారు. స్థానిక ఎన్నికల్లో దక్షిణ నియోజకవర్గం ఘనవిజయం సాధించడం రాష్ట్రానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని, అలాంటి వారికి మాత్రమే పార్టీ అధిష్టానం తగిన గుర్తింపు ఇస్తుందని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భారత్, 29వ వార్డు వైఎస్ఆర్సి పి అధ్యక్షుడు పీతల వాసు, 27వ వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి రూ.5,000 సాయం



**మరోసారి దాతృత్వం చాటుకున్న వాసుపల్లి**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 19 :**దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి అండగా నిలుస్తున్నారు. తాజాగా, 30వ వార్డుకు చెందిన ఎస్సీ మాలకుల విద్యార్థి తెలుగు ఈశ్వర్ విద్యా ఫీజుల కోసం రూ.5,000లను వాసుపల్లి తన సొంత నిధుల నుంచి అందజేశారు. అల్లిపు రం తెలుగు లక్ష్మి మనవడు అయిన ఈశ్వర్‌కు ఆశీలమెట్ట కార్యాలయంలో నగదు సహాయాన్ని అందించారు.


ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, పేదలకు మెరుగైన విద్య, వైద్యం ఉచితంగా అందించినప్పుడే అంబేద్కర్ ఆశయమైన సమసమాజం సాధ్యం. వైఎస్సా ర్‌సీపీ ప్రభుత్వం ఈ సిద్ధాంతానికి కట్టుబడి పనిచేస్తోంది" అన్నారు.జగన్మోహన్ రెడ్డి పాల నలో విద్య, వైద్య రంగాల్లో జరిగిన సంస్కరణ లు పేదలకు పెద్ద మద్దతుగా నిలిచాయని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు మెరుగై రాష్ట్రం పురోగతి దిశగా సాగాలంటే వైఎస్సా ర్‌సీపీ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ విభాగం అధ్యక్షు లు సనపల రవీంద్ర భరత్, జిల్లా సెక్రటరీ గనగల్ల రామరాజు, 38వ వార్డు యూత్ ప్రెసిడెంట్ చేపల నూకరాజు, నియోజకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షుడు ఆకుల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతే రాజు పంట ధర హక్కు రైతులకే రావాలి

**ఎమ్మెల్యే గంటా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్,**






**భిమిలి, పెన్ పవర్, నవంబర్ 19 :**రైతులు పండించిన పంటకు, మార్కెట్‌కి వెళ్లే లోపే విలువ తగ్గిపోకుండా వారు స్వయంగా ధర నిర్ణయించే స్థితి రావాలంటే ప్రభుత్వం బలమైన చర్యలు తీసుకుంటోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు.భీమునిపట్నం మండలం తాటి తూరులో నిర్వహించిన పీఎం కిసాన్ 21వ విడత, అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటాతో పాటు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, వ్యవసాయ అధికారి అప్పలస్వామి పాల్గొన్నారు.

రైతు పాలిట వెలుగులు నింపేందుకు కూటమి కట్టుబడి ఉంది ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ,రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అని చెప్పుకుంటున్నా%ౌ% వారి కష్టాలు తగ్గే పరిస్థితి రావాల్సిన అవసరం ఉందని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలి సి రూ.20 వేల వార్షిక ఆర్థిక సహాయం అందిం చడం రైతులకు గొప్ప ఊరటగా మారిందని తెలిపారు.పంట నిల్వ సౌకర్యం కోసం గిడ్డం గుల నిర్మాణానికి ప్రభుత్వ కసరత్తు ప్రారంభ మైందని చెప్పారు.దళారి వ్యవస్థ తగ్గేందుకు రైతుల వద్దనే పంట కొనుగోలు చేసే కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.విద్యార్థుల కోసం ఇచ్చే అమ్మఒడి ప్రయోజనాలు ఇప్పుడు ఇంట్లో చదువు సాగించే ప్రతి ఒక్కరికీ చేరుతున్నా యని గుర్తుచేశారు.భీమిలి నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే రూ.500 కోట్ల విలువైన పనులు సాగుతున్నాయని, మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.రైతుల ఖాతాల్లో రూ.12.64 కోట్ల సాయం

కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ మాట్లాడుతూ

పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల కింద జిల్లాలో 18,573 మందికి రూ.12.6403 కోట్లు జమ అవుతున్నాయని తెలిపారు.

ఇందులో భీమిలి నియోజకవర్గానికి చెందిన 14,981 మంది రైతులు రూ.10.0617 కోట్లు పొందుతున్నారని చెప్పారు.రైతులు సాయం విత్తనాలు, ఎరువులు మరియు వ్యవసాయ పనులకు వినియోగించుకోవాలనిసూచించారు.

రైతు సేవా కేంద్రాల పరిధిలో 13,584 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్త య్యాయని పేర్కొన్నారు.24%-%72 గంటల్లోనే నగదు చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకుం టామన్నారు.బిందు సేద్యానికి 90% రాయితీ, 87 క్వింటాళ్ల విత్తనాల పంపిణీ కూడా సాగుతోం దని వివరించారు.

ఈ కార్యక్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, రైతులకు విత్తనాల ప్యాకెట్లు పంపిణీ చేశారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆటోల్లో అధిక ప్రయాణికులు ఎక్కించవద్దని సీఐ సుధాకర్ హెచ్చరిక



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 19:**పరిమితిని మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించడం ప్రమాదాలకు దారితీస్తుందని గూడెం కొత్త వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆటో డ్రైవర్లకు సూచించారు. బుధవారం గూడెం కొత్త వీధిలో రోడ్డు భద్రతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రయాణికులు మరియు ఆటో రిక్షా డ్రైవర్లతో మాట్లాడారు. వాహనాల్లో నిర్ణీత సంఖ్యకు మించిన వారికి ప్రయాణ అవకాశమివ్వడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సీఐ సుధాకర్ తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇకపై విస్తృతంగా తనిఖీలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.నిబంధనలు ఉల్లంఘించిన డ్రైవర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రయాణికులు కూడా భద్రతా నియమాలను పాటించాల్సిన బాధ్యత ఉందని సూచించారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

50వ వార్డులో కోటి సంతకాల సేకరణకు భారీ స్పందన





**విశాఖ దక్షిణం, పెన్ పవర్,నవంబర్ 19 :**విశాఖపట్నం 50వ వార్డులో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రచ్చబం డ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉత్సా హంగా జరిగింది. మాధవధారా 48%ూ% బస్ స్టాప్ వద్ద వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, ఉత్తర నియో జకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు, మేధావులు, స్థానిక ప్రజలనుంచి పెద్ద ఎత్తున సంతకాలు స్వీకరించారు. ప్రజాభి ప్రాయాన్ని పక్కనబెట్టి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వాలనే కుట్ర పూరిత నిర్ణయం తీసుకోవడం తీవ్రంగా ఖండనీయమని శ్రీ కె.కె. రాజు పేర్కొన్నారు. ఆరోగ్య రంగంపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం భవిష్యత్తు తరాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయన మండిపడ్డారు.మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యా ప్తంగా ఈ కోటి సంతకాల సేకరణ మహా ఉద్యమంగా మారిందని, అన్ని జిల్లాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో 50వ వార్డు అధ్యక్షులు లాలం వేణు గోపాలస్వామి, అంబటి శైలేష్, శివరాం, సనపల నారాయణస్వామి, పాతపట్నం రామ్మోహన్, పైడి శ్రీనివాసరావు, బగాది విజయ్ కుమార్, బగాది శ్రీరామమూర్తి, దవళ నారాయ ణరావు, పైడి ప్రతాప్, పొన్నాడ అప్పారావు మాస్టర్, సబ్బవరపు శ్రీనివాస్, రేవతి, భవాని, చైతన్య, ప్రకాశ్, వెంకటరావు, సనపల రమేష్, పప్పల లక్ష్మణరావు, అమర్ రెడ్డి, రత్నం, కె. చిన్న, బొట్ట రాజు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవం రెండో విడత విడుదల -రైతుల ఖాతాల్లో రూ.7,000 జమ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 19:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా అన్నదాత సుఖీభవం పథకంలోని రెండో విడతను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. కేంద్ర ప్రభుత్వం అందించే జై కిసాన్ కింద రూ. 2,000, రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవం కింద రూ. 5,000 చొప్పున మొత్తం రూ. 7,000 రైతుల ఖాతాల్లో నేరుగా జమ అయ్యాయని జి.కె. వీధి టిడిపి మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ప్రభుత్వ కాలంలో నిలిచిపోయిన అనేక సంక్షేమ పథకాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించి రైతులకు న్యాయం చేస్తోందని కొండలరావు అన్నారు. రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకే వాగ్దానాలను సమయానికి అమలు చేస్తోందని పేర్కొన్నారు.రైతులందరూ తమ ఖాతాల్లో రూ. 7,000 జమ అయ్యాయో లేదో తప్పనిసరిగా పరీక్షించుకోవాలని ఆయన సూచించారు. "ఎవరెవరి ఖాతాల్లో డబ్బులు జమ కాకపోతే, సంబంధిత రుజువులతో సచివాలయానికి వెళ్లి వివరాలు చెక్ చేసుకోవచ్చు. ప్రభుత్వం రైతులకు అండగా నిలిచే మంచి ప్రభుత్వం" అని కొండలరావు అన్నారు.



## గంజాయి కేసులో నిందితులను గోపాలపట్నం పోలీసులు పట్టివేత

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 19 :** గత కొన్ని నెలలుగా పోలీసులకు చిక్కకుండా దొంగచాటుగా తిరుగుతున్న ఇద్దరు గంజాయి సప్లయర్లు చివరకు గోపాలపట్నం పోలీసులకు పట్టుబడ్డారు. గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న గుంట కార్తీక్ (హుకుంపేట), బాబుల కొర్ర (కొరాపుట్, ఒడిశా)లకు ప్రత్యేక బృందం గురువారం అర్ధరాత్రి జరిగిన ఆపరేషన్‌లో అరెస్ట్ చేసింది. పోలీసుల సమాచారం మేరకు, ఈ ఇద్దరూ గంజాయి సరఫరా వ్యవహారంలో కీలక ముద్దాయిలు. వారిపై కేసులు నమోదు అయినప్పటి నుంచి హుకుంపేట, జ్యాలాపుట్, కొండ ప్రాంతాలు, రాష్ట్ర సరిహద్దుల వెంట ఆశ్రయం తీసుకుంటూ తరచూ చోటు మార్చుకుంటూ తప్పించుకుంటున్నారని అధికారులు తెలిపారు.

గోపాలపట్నం ఎస్హెచ్ఓ సన్యాసినాయుడు నేతృత్వంలో ఏర్పరచిన ప్రత్యేక బృందం సేకరించిన సమాచారంతో హుకుంపేట, జ్యాలాపుట్ పరిసర ప్రాంతాల్లో నిన్న నిర్వహించిన దాడుల్లో ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. పర్యవేక్షణ, మోటార్‌సైకిల్ పహారా, స్థానిక సమాచారదారుల సహకారంతో జరిగిన కాంబింగ్ ఆపరేషన్ విజయవంతమై నిందితులను పట్టుకునే అవకాశం లభించింది. అరెస్టైన కార్తీక్, బాబుల కొర్రలను పోలీసులు ఈరోజు కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్‌కి తరలించాలని ఆదేశించింది. నిందితులు పనిచేసిన గంజాయి సరఫరా నెట్‌వర్క్‌పై మరిన్ని వివరాలు వెలికితీసేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు. పోలీసులు గంజాయి రవాణా మరియు సరఫరా గొంగళిపెట్టెను పూర్తిగా భగ్నం చేయడానికి తమ చర్యలు మరింత కఠినతరం చేస్తామని తెలిపారు.



## పారిశుద్ధ్య కార్మికులకు కార్పొరేటర్ చేతుల మీదుగా యూనిఫాంలు పంపిణీ

జీవీఎంసీ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతకు ప్రాధాన్యం

పారిశుద్ధ కార్మికుల సేవలకు మన్ననలు






**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 19 :** గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పరిధిలోని 89వ వార్డు కొత్తపాలెంలో పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాంలను అందజేశారు. ఈ కార్యక్రమం వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వార్డు కార్పొరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ మెంబర్ దాడి వెంకట రమేష్ తో యూనిఫార్మ్‌ల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ పర్మినెంట్ వర్కర్లకు లభించే సదుపాయాలు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకూ అందాలి. రోజూ శ్రమించి పట్టణాన్ని శుభ్రంగా ఉంచేందుకు కృషి చేసే పారిశుద్ధ్య సిబ్బందికి ప్రభుత్వం, పెద్దలు గుర్తింపు ఇస్తున్నారు. శానిటరీ వర్కర్ల సేవలకు విలువ కట్టడం అసాధ్యం. వారి శ్రమ అమూల్యమని పేర్కొన్నారు.

కార్పొరేటర్ మాటల్లో, పారిశుద్ధ్య కార్మికులు పట్టణ అభివృద్ధిలో కనిపించని యోధులు, వారి పనిని గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. జీవీఎంసీ తరఫున అవసరమైన రక్షణ పరికరాలు, యూనిఫార్ములు, సేఫ్టీ కిట్లను దశలవారీగా మరింత విస్తృతంగా అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బి విజయ్ కుమార్, కార్యదర్శి గవ్వ భాస్కర్, టిడిపి నాయకులు స్థానిక గ్రామ పెద్దలు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు. వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, వార్డు శానిటేషన్, క్లీనింగ్ %ఁ% ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, మేస్త్రిలు, ఔట్సోర్సింగ్ సూపర్వైజర్లు, జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్లు, సీఐటీయూ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు కార్మికులలో నమ్మకాన్ని పెంచడమే కాకుండా, జీవీఎంసీ పరిపాలనలో పారదర్శకత, బాధ్యతను మరింత బలోపేతం చేస్తాయి.

## మదర్ తెరిసా సేవా సంఘం, బ్లడ్ డోనర్స్ క్లబ్ సంస్థ ఆధ్వర్యంలో రగ్గుల వితరణ.

**అనంతగిరి నవంబర్ 19. పెన్ పవర్** మీ వార్త జిల్లా అనంతగిరి మండలంలోని మారుమూల గ్రామాలైన తేనెపుట్టు, తెల్లారపాడు, రేగం, నందిగుమ్మి, డెక్కాపురం, రాజుపాక గ్రామాలలో 80 మంది వృద్ధులకు మదర్ తెరిసా సేవా సంఘ, బ్లడ్ డోనర్స్ క్లబ్ సంస్థ ఫౌండర్ అండ్ అధ్యక్షులు త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో రగ్గులు వితరణ బుధవారం నిర్వహించారు. ఈ నిర్వహణ కార్యక్రమం మదర్ తెరిషా క్లబ్ ప్రెసిడెంట్ ప్రసాద్ పట్నాయక్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఉన్న పేద గిరిజన ప్రజలకు చలి నుంచి రక్షణ కొరకు, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం రగులు పంపిణీ చేస్తామన్నారు. అలాగే నరాజి మల్లేశ్వరరావు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా గిరిజన ప్రాంతంలో పాఠశాల విద్యార్థులకు. నోట్ పుస్తకాలు, పలకలు, పెన్సిల్స్ అలాగే ఆయా గ్రామాల ప్రజలకు దుప్పట్లు రగులు పంపిణీ చేస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రశంసించారు. కార్యక్రమంలో మదర్ తెరిసా సేవా సంఘం సభ్యులు బగ్గాం జోగారావు,చిలకలగెడ్డ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నరాజి. మల్లేశ్వరరావు,గిరిజన సంఘం నాయకులు సోమేల నాగులు,ప్రజాశక్తి పాత్రికేయ ప్రతినిధి రామన్న,ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ చేసిన హోంగార్డుకు జిల్లా ఎస్పీ ఆర్థిక సహాయం



**అనకాపల్లి, పెన్ పవర్, నవంబర్ 19 :** సేవలో నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన హోంగార్డు కైసర్ల కృష్ణారావుకు అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ తరఫున ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా సేవలు ముగించుకుని పదవీ విరమణ పొందిన కృష్ణారావుకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా ఆర్థిక సహాయం అందజేయడం అనకాపల్లి పోలీసు వ్యవస్థలో మంచి స్ఫూర్తిదాయక చర్యగా నిలిచింది. ఉమ్మడి అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు, తమ సహచరుడి కోసం స్వచ్ఛందంగా ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను విరాళంగా ఇచ్చారు. ఈ విరాళాల ద్వారా సమకూరిన రూ. 4 లక్షల 3వేల, 670 విలువైన చెక్కును జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో కైసర్ల కృష్ణారావుకు స్వయంగా అందజేశారు.

**ఈ బాధ్యతా బోధక కార్యక్రమంలో మాట్లాడుతూ ఎస్పీ తుహిన్ సిన్హా,**

'కైసర్ల కృష్ణారావు విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, నిజాయితీ, విశ్వసనీయత ఎంతో శ్లాఘనీయమైనవి. ఇలాంటి అంకితభావం కలిగిన సిబ్బంది వల్లే పోలీసు వ్యవస్థ మరింతగా ప్రజల విశ్వాసాన్ని పొందుతుందని ప్రశంసించారు. అలాగే, హోంగార్డులు స్వయంస్ఫూర్తితో ముందుకొచ్చి సహోద్యోగికి ఆర్థిక సహాయం అందించటం పోలీసు కుటుంబంలో పరస్పర సహకారం, ఐక్యతకు నిదర్శనమని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కార్యాలయ పరిపాలన అధికారి సి. హెచ్. తిలక్ బాబు, జూనియర్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ప్రభుత్వ విప్ గణబాబు ఆకస్మిక పరిశీలన





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 19 :** జీవీఎంసీ 52వ వార్డ్, గణేష్ నగర్‌లోని అంగన్వాడి కేంద్రాన్ని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఈ రోజు ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలో ఉన్న 15 మంది చిన్నారుల అభివృద్ధి, ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలు, అలాగే అందజేస్తున్న పౌష్టికాహార నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. సందర్శన సందర్భంగా 3 నెలల వయస్సు నుండి 6 సంవత్సరాల పిల్లలు, అలాగే గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు ఇవ్వబడుతున్న గుడ్లు, పాలు, పౌష్టికాహార పదార్థాలు సరైన విధంగా పంపిణీ అవుతున్నాయా అనే అంశంపై ఆయన ఆరా తీశారు. పిల్లల ఆరోగ్యాభివృద్ధి కోసం అందిస్తున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని గుర్తించిన గణబాబు, ఇంకా మెరుగైన వసతులు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంగన్వాడి కేంద్రానికి ప్రస్తుతం శాశ్వత భవనం లేకపోవడంతో, చిన్నారుల కోసం మరింత అనుకూలమైన వాతావరణం అవసరమని గుర్తించిన గణబాబు, త్వరలోనే ఈ అంగన్వాడి కేంద్రానికి శాశ్వత భవనం నిర్మించేందుకు చర్యలు చేపడతామని ప్రకటించారు. దీని ద్వారా పిల్లలకు సురక్షిత మరియు శుభ్రమైన వాతావరణం, మెరుగైన విద్యా%-%ఆరోగ్య సేవలు అందించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ నీలిమ, సూపర్వైజర్ జ్యోతి, టీచర్ మార్త పాల్గొన్నారు. అధికారులు కేంద్రం నిర్వహణ, హాజరు, పౌష్టికాహార పంపిణీ, రికార్డుల నిర్వహణ వంటి అంశాలపై గణబాబుకి వివరాలు అందించారు. ప్రజల ఆరోగ్య, విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సేవలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంలో గణబాబు పునరుద్ఘాటించారు.

# అనకాపల్లి జిల్లా ప్రజల్లో చైతన్యం నింపుతున్న అభ్యుదయ సైకిల్ ర్యాలీ





**అనకాపల్లి, పెన్ పవర్, నవంబర్ 19 :**
విశాఖపట్నం రేంజ్ పోలీసుల ఆధ్వర్యంలో సాగుతున్న సందేశంతో కూడిన అభ్యుదయ సైకిల్ ర్యాలీ అనకాపల్లి జిల్లాలో విస్తృత ప్రజా మద్దతు పొందుతోంది. పాయకరావుపేట నుండి ఇచ్చాపురం వరకు కొనసాగుతున్న ఈ భారీ ర్యాలీ, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విద్యార్థులు, యువత, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, సామాన్య ప్రజల్లో విశేష అవగాహనను సృష్టిస్తోంది. ర్యాలీ పరవాడ, మునగపాక, అచ్యుతాపురం మండలాల్లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమాలతో ప్రజల్లో అపూర్వమైన స్పందనను రాబట్టింది.

**పరవాడ మండలం లంకెలపాలెం జంక్షన్‌లో విశేష స్పందన..**

ఉదయం 10 గంటలకు లంకెలపాలెం జంక్షన్‌లో జరిగిన ఆంటీ డ్రగ్ ఎవర్నెస్ ప్రోగ్రాంలో డీఎస్పీ వి. విష్ణు స్వరూప్, ఇన్స్పెక్టర్ ఆర్. మల్లికార్జునరావు, స్థానిక జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్, ఫార్మా సంస్థల ప్రతినిధులు, ట్రేడర్స్ అసోసియేషన్ సభ్యులు, ఇన్‌చార్జ్ ఎంపీడీవో పాల్గొన్నారు. ర్యాలీ సైక్లిస్టులు, ముఖ్యంగా మనోజ్‌తో పాటు విద్యార్థులు, ప్రజలకు డ్రగ్స్ వలన కలిగే మానసిక, శారీరక, సామాజిక దుష్ప్రభావాలను వివరించారు. గోన్నా కాలేజ్ విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి.

తరువాత డ్రగ్–ఫ్రీ సొసైటీకి సంకేతంగా బెలూన్లను ఆవిష్కరించి, డ్రగ్స్‌కు దూరంగా సమాజం కోసం ముందుకు అనే ప్రతిజ్ఞ చేశారు. పరవాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద కోలాటం, డప్పు, డీజే వాహనాలతో ర్యాలీకి ఘన స్వాగతం లభించింది.

**మునగపాక మండలం – విద్యార్థులు, ప్రజల భారీ సమీకరణ..**

ర్యాలీ మునగపాక మండలంలోకి ప్రవేశించగానే విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ఎలమంచిలి సీఐ ఎస్. ధనుంజయరావు, మునగపాక ఎస్సై పి.ప్రసాదరావు, ఎస్సైలు సావిత్రి, ఉపేంద్ర, రామకృష్ణ పాల్గొన్నారు.

నాగులపల్లి, ఒంపోలు, మునగపాక, తిమ్మరాజుపేట మార్గంలో నినాదాలతో సాగింది. డీజే వాహనాలు, విద్యార్థుల చేతిలో పలకరించు సందేశాలూ ర్యాలీని మరింత ప్రభావవంతం చేశాయి. మునగపాక హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎల్‌ఈడి స్క్రీన్ ద్వారా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై వీడియోలు ప్రదర్శించగా, ప్రజలకు పాంప్లెట్లు కూడా పంపిణీ చేశారు.

**అచ్యుతాపురం మండలం పోలీసుల ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమం..**

అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ మైదానంలో ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఈఓ ప్రభుత్వ వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. తరుణులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి, జీవితాన్ని నాశనం చేసే మాదకద్రవ్యాల ప్రభావాన్ని సామాజిక బాధ్యతగా అందరూ అరికట్టాలని అధికారులు పిలుపునిచ్చారు.

**ప్రజా ప్రతినిధుల అభినందనలు..**

ర్యాలీ మునగపాక, అచ్యుతాపురం ప్రాంతాల గుండా వెళ్లిన సందర్భంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ర్యాలీ బృందాన్ని అభినందించి, మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసుల కృషిని ప్రశంసించారు.

ఈ సందర్భంగా డీఐజీ గోపినాథ్ జట్టి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని, మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటంలో పోలీసులు మాత్రమే కాదు, సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలని, డ్రగ్స్‌కు బానిసైన వారిని దూరం చేయకుండా వారికి సహాయం అందించాలని సూచించారు. అదేవిధంగా,
జాగ్రత్త, అవగాహన, పోలీసులకు సహకారం
అనే మూడు మార్గాల ద్వారా డ్రగ్ మాఫియాలను పూర్తిగా నిర్మూలించవచ్చని అన్నారు.


**ప్రజలకు విజ్ఞప్తి..**

సందేహాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనిస్తే వెంటనే టోల్ ఫ్రీ 1972, డయల్ 100 స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సమాచారం డ్రగ్ నెట్‌వర్క్‌లపై శక్తివంతమైన ఆయుధమని డీఐజీ పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జరుగుతున్న అభ్యుదయ సైకిల్ ర్యాలీ ప్రజల్లో మాదకద్రవ్యాల ప్రమాదాలపై అపూర్వమైన చైతన్యాన్ని రేకెత్తిస్తోంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, యువత, ప్రజలు విస్తృతంగా పాల్గొనడంతో ర్యాలీ ప్రభావం మరింత పెరిగింది. జిల్లాలో డ్రగ్–ఫ్రీ వాతావరణం కోసం ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అనకాపల్లి జిల్లా పోలీసులు తెలిపారు.





# రైతన్నలకు అండగా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్.






- 2025-26 సంవత్సరానికి రెండో విడత గా రైతులు ఖాతాలో 7000 జమ.
- విడతలవారీగా ఏడాదికి 20,000 రైతులు ఖాతాలోకి

**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 19 పెన్ పవర్.** రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ – పియం కిసాన్ నిధులను విడుదల చేసిన సందర్భంగా బుధవారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత నిధులను కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే%డ% ప్రభుత్వ విప్.తోక జగదీశ్వరి విడుదల చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పియం కిసాన్ పథకం ద్వారా రైతులకు 2025–26 సంవత్సరానికి రెండో విడతగా రైతులకు వారి ఖాతాలో 7000 జమ చేయడం జరిగిందని,సెంట్రల్ గవర్నమెంట్ 6 వేలు,స్టేట్ గవర్నమెంట్14వేలు కలిపి3విడతల కింద సంవత్సరానికి 20,000 రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గంలో 39084మంది రైతు సోదర,సోదరీమణులకు26.94 లక్షలు పంపిణీ చేయడం జరుగుతుందని.ఒక్కో రైతుకు ఏడు వేలు చొప్పున రైతుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయని అన్నారు.ప్రధాన మంత్రి మోడీ గారు,ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు రైతులను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ కద్రక కళావతి,ఐసిడిఎస్ పిడి కనకదుర్గ,అరకు పార్లమెంటు రైతు అధ్యక్షులు దేవకోటి వెంకట నాయుడు,ఏడిఏ కె శారద,నియోజకవర్గ రైతు అధ్యక్షులు గురాన శ్రీరామ్ మూర్తి నాయుడు,రాష్ట్ర కొప్పల వెలమ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు,రాష్ట్ర ట్రైకర్ బోర్డ్ డైరెక్టర్ పువ్వల లావణ్య,రాష్ట్ర తూర్పు కాపు డైరెక్టర్ శేఖర్ పాత్రుడు,రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్కుమార్ నాయకో,సీనియర్ నాయకులు దత్తి లక్ష్మణరావు,మరడాన తవిటినాయుడు,డొంకాడ రామకృష్ణ,ఎంపీపీ బొంగు సురేష్,భారతమ్మ,గుమ్మలక్ష్మీపురం,కురుపాం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,కె వి కొండయ్య,జోగి భుజంగరావు,మరడాన నారాయణ స్వామి,వట్టిగెడ్డ చైర్మన్ ముడడ్ల సత్యం నాయుడు,రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్,పిఏసిఎస్ చైర్మన్లు,కురుపాం ఎంపీడీవో ఉమామహేశ్వరి,కురుపాం ఏవో నాగేశ్వరరావు,వ్యవసాయ శాఖ సిబ్బంది,రైతులు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ 108వ జన్మదిన వేడుకలు.

**పాచిపేట చిన్నస్వామి.**

**అరకులోయ పెన్ పవర్ 19**: ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంతకుమారి ఆదేశాల మేరకు అరకు నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో అరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. .ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందిరమ్మ రాజ్యం. ఇంటింట సౌభాగ్యం. ఉక్కు మహిళ భారతరత్న భారతదేశ మొట్టమొదటి మహిళ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ హరిత విప్లవం పేదరిక నిర్మూలనకై కృషి చేసినారనీ పాచిపేట చిన్నస్వామి తెలిపారు.

పంచవర్ష ప్రణాళిక ప్రవేశపెట్టిన మహిళ నేత అనేక జాతీయ బ్యాంకులు. విమానాశ్రయాలు. పరిశ్రమాలు నెలకొల్పి దేశానికి అగ్రపదంలో నడిపించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత శ్రీమతి ఇందిరా గాంధీ గిరిజనులకు. హరిజనులకు ఇందిరమ్మ గృహాలు అనేక చట్టాలు హక్కులు కల్పించారు ఇందిరా గాంధీ ఆశయ సాధన కోసం యువత కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పనిచేయాలని చిన్నస్వామి పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు ఎం ప్రేమ్ కుమార్ సీనియర్ నాయకులు శెట్టి భగత్ రామ్ యూత్ కాంగ్రెస్ నాయకులు అచ్చిబాబు రాంబాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శానిటరీ సిబ్బందికి టీడీపీ నాయకుల చేతుల మీదుగా వస్త్రాల పంపిణీ





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 19 :** జీవీఎంసీ 91వ వార్డ్, గోపాలపట్నం, లక్ష్మీనగర్ పరిధిలో శానిటరీ సిబ్బంది సేవ అభినందిస్తూ, వారి కోసం అవసరమైన వస్త్రాలను అందించే కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు సూచన మేరకు, వార్డు టీడీపీ అధ్యక్షులు నారిపిన్ని సత్తిరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శానిటరీ సిబ్బందికి డ్రెస్ క్లాత్‌లు, చీరలు, టవర్స్‌ను పంపిణీ చేశారు. నగర పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న శానిటరీ సిబ్బంది కృషిని అభినందిస్తూ, వారికి సహాయకంగా నిలవడం పార్టీకి ఆనందకరమని నారిపిన్ని సత్తిరాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్, టీడీపీ నాయకులు నరవ అనూష, మంగా లక్ష్మీ, అలజంగి శ్రీను, బోనెల రామకృష్ణ, ముదపక శివతోపాటు కానక సచివాలయం సిబ్బంది మరియు శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ శానిటరీ సిబ్బంది పట్టణ పరిశుభ్రతకు రోజురోజుకూ చేస్తున్న సేవలు అమూల్యమైనవని, వారి సంక్షేమం కోసం పార్టీ తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజలు, శానిటరీ సిబ్బంది నుండి మంచి స్పందన సాధించింది.

# జీవీఎంసీ వర్కర్స్ కు బట్టలు పంపిణీ



**మర్రిపాలెం: పెన్ పవర్ నవంబర్ 19**
జీవీఎంసీ 54వ వార్డ్ జ్యోతి నగర్ జీవీఎంసీ వార్డ్ ఆఫీస్ వద్ద జీవీఎంసీ వర్కర్స్ మరియు సూపర్వైజర్స్ కి మహిళలకు మూడు చీరలు, బ్లౌజ్,3టవల్స్, మగవాళ్ళకి 7 మీటర్లు తాను, 3టవల్స్, జీవీఎంసీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 54వ వార్డు టిడిపి అధ్యక్షులు కార్తీక్ కుట్ట మాట్లాడుతూ రోడ్లు పై వీధిలో ఉన్న చెత్తను పారివేసి సమాజానికి ఎంత సేవ చేస్తున్నారు. మీకు ఈరోజు ఈ విధంగా కూటమి ప్రభుత్వం ద్వారా ఇవ్వడం నాకు ఆనందంగా ఉందని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, బిజెపి అధ్యక్షులు రాంబాబు, అవునపు శ్రీనివాస్, జ్యోతిష్, కోసెట్టి కనకరాజు, శ్రీను, జీవీఎంసీ సిబ్బంది కూడా పాల్గొన్నారూ.ద

# ఘనంగా బ్రహ్మ సూత్ర శివుని కి రుద్రాభిషేకం






**కూర్మన్నపాలెం: పెన్ పవర్, నవంబర్ 19**
జీవీఎంసీ 87 వార్డు వడ్లపూడి నిర్వశిత కాలనీ వడ్లపూడి లో ఉన్న శ్రీ సీత రామలింగేశ్వర స్వామి ఆలయం లో బ్రహ్మ సూత్ర శివలింగం కి రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించబడింది. స్థానిక అర్చకుల వైదిక మంత్రోచ్చారణల నడుమ బ్రహ్మ సూత్రం కలిగిని శివలింగం కి పాలు, చక్కెర, తేనె, పండు రసాలు, గంగాజలంతో అభిషేకాలు నిర్వహించారు.ముందు గా మట్టి శివలింగలు ఊరేగింపు నిర్వహించారు. ప్రతి భక్తులు ఒక్కొక్క శివలింగం కి అభిషేకలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక అలంకరణలు, ఏర్పాటు చేయగా పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది.

ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కార్పొరేటర్ బోండా జగన్నాధం పాల్గొని మాట్లాడుతూ, భక్తుల సంక్షేమం, గ్రామాభివృద్ధి కోసం భవిష్యత్‌లో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడతామని ఆలయ నిర్మాణాలు జరిగిన రెండు సంవత్సరాల్లోనే అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధితో పాటు టిడిపి పటిష్టతకుకృషి





* శాప్ డైరెక్టర్ జగదీశ్వరి

**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, నవంబర్ 19.** రాష్ట్రంలో క్రీడల అభివృద్ధితో పాటు తెలుగుదేశం పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని శాప్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. పోలవరం నియోజకవర్గం చేగొండపల్లి గ్రామానికి చెందిన జగదీశ్వరి విజయ నాయక్ దంపతులు టిడిపికి వీర అభిమానులు. వీరి పూర్వీకుల నుండి తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందిస్తున్నామని తమ అనుభవాలను పెన్ పవర్ తో పంచుకున్నారు. మంచి విద్యావంతులైన కుటుంబంలో వచ్చిన జగదీశ్వరి విజయ్ నాయక్ ను గత 13 ఏళ్ల కిందట వివాహం చేసుకున్నారు. నాటి నుండి నేటి వరకు ఇరువురు పార్టీ పట్ల అభిమానం, అంకితభావంతో పనిచేయడం, సేవ దృక్పథంతో ఉంటూ, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం వంటివి భార్యాభర్తలు ఇరువురు బాల్యం నుండే అలవర్చుకున్నారు. అందులో భాగంగా ఆపదలో ఉన్న ఎంతోమందికి చేయూత, వైద్య, మందుల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం, అగ్ని ప్రమాద బాధితులకు నిత్యవసర వస్తువుల పంపిణీ, ఆపన్న హస్తులను ఆదుకోవడం వంటి ఉత్తమ గుణాలను అలవర్చుకున్నారు. అలాగే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహణ, గిరిజన గ్రామాల్లోని విద్యార్థుల చదువు కావలసిన విద్యా సామాగ్రి అందజేత, ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడడం వంటి కార్యక్రమాలను జగదీశ్వరి విజయ్ లు దగ్గరుండి మరి చేస్తూ ఉండేవారు. మారుమూల గిరిజన గ్రామాల్లోని యువత క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో ఆరు పాఠశాలలకు లక్ష 25 వేల రూపాయలు విలువ చేసే ఆటల పరికరాలు అందజేశారు. వాలీబాల్, క్రికెట్ కిట్, అన్ని వస్తువులు కలిగి ఉండే వాటిని విద్యార్థులకు అందించామన్నారు. ఒక్కొక్క కిట్టు విలువ సుమారు 21000 ఉంటుందన్నారు. అలాగే పోలవరం నియోజకవర్గ పరిధిలోని 50 పంచాయతీలకు లక్ష 30 వేల రూపాయలతో వాలీబాల్ కిట్స్ అందించమన్నారు. ఒక్కొక్క కిట్టు విలువ సుమారు 2600 రూపాయలు ఉంటుందన్నారు. జగదీశ్వరి ఎం ఏ బి ఈ డి వంటి ఉన్నత చదువులను చదివి గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూ ఉండేవారు. అయితే రాజకీయంగా ప్రజలకు చేరువుగా ఉంటూ మారుమూల గ్రామాల్లో ఉండే గిరిజనులకుసేవ చేయాలనే సదుద్దేశంతో తాను పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేశారు. రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జగదీశ్వరి తెలుగుదేశం పార్టీ తరఫున తన నామినేషన్ను దాఖలు చేశారు. కూటమి సీట్లు సర్దుబాటులో భాగంగా పోలవరం అసెంబ్లీ సీటును జనసేనకు కేటాయించడంతో తన నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. అయితే అప్పటినుండి కూడా తన భర్త విజయ్ తో కలిసి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఎవరికి ఏ ఆపద వచ్చినా వారికి అండగా ఉంటూ రాజకీయంగా ముందుకు దూసుకుపోతున్నారు. జగదీశ్వరి భర్త విజయ్ టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తుండగా ఈమె రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ గా తన సేవలను అందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ ఇటు క్రీడలను అటు పార్టీని ప్రోత్సహిస్తూ ముందుకు వెళ్తున్నారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఎన్నికల ముందు రాష్ట్రంలో పర్యటించినప్పుడు ఆ పర్యటన ఆది నుండి అంతవరకు విజయ్ లోకేష్ తో ఉండడం విశేషం. 75 నియోజకవర్గాల్లో లోకేష్ తో పాటు విజయ పాదయాత్ర



చేయడం గమనార్హం. మధ్య మధ్యలో భార్య జగదీశ్వర్ ని సైతం పాదయాత్రలో భాగస్వామిని చేసి తన స్వామి భక్తిని నిరూపించుకున్నారు. పోలవరం నియోజకవర్గం తో పాటు పశ్చిమగోదావరి జిల్లా లో జరిగే పలు కార్యక్రమాల్లో మిగిలిన నాయకులతో కలిసి పాల్గొంటూ పార్టీకి విధేయులుగా కొనసాగుతున్నారు. అయితే పార్టీలో కష్టపడే వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుంది అనడానికి నిదర్శనం ఈ దంపతులు అని పలువురు చెప్తున్నారు. వీరి పట్టుదలను పార్టీ అభివృద్ధికి వీరు చేస్తున్న కృషిని గుర్తించిన టిడిపి అధిష్టానం మరిన్ని పార్టీ బాధ్యతలను అప్పగిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఈ యువ దంపతుల సారధ్యంలో పార్టీ దిన దినము అభివృద్ధి చెందుతుందని, ఈ దంపతులు రాజకీయంగా రాణిస్తారని ఆశిద్దాం.






## నాటు పడవ యాజమాని పై కఠిన చర్యలు



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 19:**ఎటువంటి అనుమతులు లేకుండా నాటు పడవలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై డి. రామ్ కూమార్ తెలిపారు. వంగలపూడి గ్రామానికి చెందిన సంగానిస్వామీ అనే వ్యక్తి నాటు పడవలపై ప్రయాణికులను ఎటువంటి అనుమతులు లేకుండా సూమారు 20 మంది ప్రయాణికులను ఎక్కించుకుని మండలంలోని రామచంద్రరావు రేవు నుండి పట్టిసీమకు భక్తులను తీసుకు వెళ్తున్న సమయంలో పోలవరం పోలీసులు ఆపారు. అనుమతులులేని కారణంగా నాటు పడవను సీజ్ చేసి సంగాని స్వామి పై కేసు నమోదు చేశారు. నిందితుడ్ని సీతానగరం తాసిల్దార్ కార్యాలయంలో హాజరు పరిచి రెండు లక్షల రూపాయలు వ్యక్తిగత పూచీకత్తుతో బైండోవర్ చేయించారు. అనంతరం ఎస్సై డి. రామ్ కూమార్ మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేని నాటు పడవలు గోదావరిలో తిప్పకూడదన్నారు.

## అణగారిన వర్గాల ఆశాకిరణం ఇందిరమ్మ.....ధరణాలకోట శ్రీను



**ప్రత్తిపాడు, పెన్ పవర్, నవంబర్ 19 :**
మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రత్తిపాడు అంబేద్కర్ కళామందిర్ సెంటర్లో నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ కేంద్ర మంత్రి యమ్.యమ్. పల్లంరాజు ఆదేశాల మేరకు పిసిసి సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షులు ధరణాలకోట శ్రీను ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన ధరణాలకోట శ్రీను, అనంతరం మాట్లాడుతూ "ఇందిరా గాంధీ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన నేత" అని పేర్కొన్నారు. దేశాభివృద్ధి, సామాజిక న్యాయం, స్త్రీ శక్తీకరణలో ఆమె చూపిన దారిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొప్పన కోటేశ్వరరావు, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి కొల్లు వీర గణేష్, దాసరి సత్తిబాబు, కందిమల్ల శామ్యూల్, ఇరుగుల చక్రం తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన బాలిక తల్లిదండ్రులకు అప్పగింత



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 19:**అదృశ్యమైన బాలికను పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. మండలంలోని వంగలపూడి గ్రామానికి చెందిన పదహారేళ్ల బాలిక ఇంటిలో మందలించారని చెప్పకుండా వెళ్ళిపోయింది. తండ్రి యాళ్ళ వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఎస్సై డి. రామ్ కుమార్ కేసు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాలిక నాగంపల్లిలో ఉన్నట్లు గుర్తించారు. చదువులో వెనకబడడంతో బాలికను తల్లిదండ్రులు మందలించారని దీంతో బాలిక చుట్టాల ఇంటికి వెళ్లినట్లు దర్యాప్తులో తేలిందని ఎస్సై డి. రామ్ కూమార్ తెలిపారు.బాలికను తల్లిదండ్రులకు అప్పగించి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు.

# 18వ డివిజన్ నీటి సరఫరా వాల్వుల్లో అపరిశుభ్రత

* నీటి సరఫరా వేళలు పాటించని ట్యాంక్ ఆపరేటర్లు
* పట్టించుకోని ఇంజనీరింగ్ అధికారులు



**ఏలూరు నవంబర్ 19 పెన్ పవర్ :** ఏలూరు నగరపాలక సంస్థ 18వ డివిజన్ గొల్లాయిగూడెం రక్షిత నీటి సరఫరా చేసే వాల్వ్ లు అపరిశుభ్రత నెలకొంది. కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఓ హెచ్ ఆర్ నుండి కుళాయిల ద్వారా ఇళ్లకు తాగునీరు సరఫరా జరిగే నీరు దుర్వాసనతో, పచ్చగా ఉంటుందని, క్రిమి కీటకాలు వస్తున్నాయని గొల్లాయిగూడెం కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఐదు లక్షల నీటి సరఫరా సామర్థ్యం కలిగిన ఈ రక్షిత నీటి ట్యాంకును 15 రోజులకు ఒకసారి నిబంధనల ప్రకారం శుభ్రం చేయాల్సి ఉన్నా, ఓ హెచ్ ఆర్ వద్ద బోర్డుపై ట్యాంకును శుభ్రపరచకుండానే ట్యాంక్ వాచర్ పరిశుభ్రపరచినట్టు,తదుపరి పరిశుభ్రపరచాల్సిన తేదీలను నమోదు చేస్తున్నారని ఆరోపణలు వెలువడ్డాయి. ఓ హెచ్ ఆర్ ద్వారా అనుసంధానం చేసిన ఇళ్ల కుళాయిలకు సరఫరా జరిగే తాగునీటిని సేవించి జ్వరాల బారిన పడుతున్నామని, గొల్లగూడెం ప్రాంత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి 18వ డివిజన్లోని ఓ హెచ్ ఆర్ వాల్వులను శుభ్రపరచి, ప్రజలు అనారోగ్యం పాడిన పడకుండా చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆశ్రమ పాఠశాలల్లో ఏపీవో రామతులసి ఆకస్మిక తనిఖీలు






**చింతూరు, పెన్ పవర్ నవంబర్ 18 :** ఐటిడిఏ చింతూరుకు చెందిన గిరిజన సంక్షేమ శాఖ సహాయ ప్రాజెక్టు అధికారి సి హెచ్ రామతులసి మంగళవారం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల బొడ్డుగూడెం, ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల నల్లకుంటలో ఆకస్మిక పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయులతో విద్యా కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించి, విద్యార్థుల అకడెమిక్ స్టాండర్డ్స్‌పై తరగతి వారీగా వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, టెరల్ అమలు, సి డి గ్రేడ్ విద్యార్థుల దత్తత పద్ధతి, ప్రత్యేక తరగతుల నిర్వహణ, ప్రతి 15 రోజులకు పరీక్షలు నిర్వహించి రిజిస్టర్‌లో ప్రగతి నమోదు చేయాలంటూ ఆదేశించారు. విద్యార్థుల్లో చదువు పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలని, వంటశాలలో పరిశుభ్రత తప్పనిసరిగా ఉండాలని, మెనూ ప్రకారం 100 శాతం భోజనం, ముఖ్యంగా ఆకుకూరలు అందించాలనీ ఆమె స్పష్టం చేశారు. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని హెచ్చరించారు. ఆదేశాలు పాటించని పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని ఏపీవో రామతులసి హెచ్చరించినట్లు సమాచారం.

## రైతు సేవా కేంద్రంలో సచివాలయ సిబ్బంది వాహనాల చార్జింగ్



**ఏలూరు నవంబర్ 19 పెన్ పవర్ :** దెందులూరు మండలం జోగన్నపాలెం సచివాలయ సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రైతులకు సేవలందించవలసిన చోట తమ వాహనాలు చార్జింగ్ చేసుకుంటున్నారు. జోగన్నపాలెం రైతు సేవ కేంద్రం వద్ద వెటర్నరీ అసిస్టెంట్ తన వాహనాన్ని చార్జింగ్ చేసుకుంటున్న దృశ్యం ఇది. ఈ దృశ్యాన్ని చూసి రైతు సేవా కేంద్రానికి వచ్చే రైతులంతా సచివాలయం సిబ్బంది తమ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానిస్తున్నారు.

## ఇతర రాష్ట్రాల ప్రజలు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి




**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 19:** ఇతర రాష్ట్రాల నుంచి కొత్త వ్యక్తులు మండల గ్రామాల్లో పనులకు వస్తే వారి పూర్తి వివరాలతో సమాచారం ఇవ్వాలని జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు బుధవారం జగ్గంపేటలోని దేవి ఫిషరీస్ యాజమాన్యం, జగ్గంపేట చాంబర్ ఆఫ్ కామర్స్ వారికి కిర్లంపూడి ఎస్సై జి.సతీష్, జగనన్న కాలనీలో పలువురికి జగ్గంపేట ఏఎస్ఐ నోటీసులు అందజేశారు. అలాగే హోటళ్లు, దాబాలు, రెస్టారెంట్లు, లాడ్జిల్లో పనిచేయడానికి, అద్దె ఇళ్లల్లో ఉండడానికి వచ్చేవారి పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నారు. ఈ సూచనలు పాటించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు శాఖకు సహకరించాలని సీఐ కోరారు. అలాగే ట్రైనీ ఎస్ఐ రాజు జగ్గంపేట సర్కిల్ పరిధిలోని హైవే ఆనుకుని ఉన్న దాబాలను పరిశీలించి కొత్త వ్యక్తులు పనులకు వస్తే తీసుకోవలసిన సూచనలు యాజమాన్యాలకు వివరించారు.

## వాడపల్లి వెంకటేశ్వరస్వామి సేవలో విశాఖ ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే బండారు

- టెన్జైల్ షెడ్డు శంకుస్థాపన -108 అంబులెన్స్ ప్రారంభం





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 19:** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామిని బుధవారం విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీ భరత్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు లు వారికి ఘనస్వాగతం పలికారు.
ఎంపీ భరత్, ఎమ్మెల్యే సత్యానందరావులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం వద్ద 1.16 కోట్ల వ్యయంతో నిర్మించనున్న టెన్జైల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.తదుపరి నూతనంగా అందుబాటులోకి వచ్చిన 108 అంబులెన్స్ వాహనాన్ని ఎంపీ, ఎమ్మెల్యే లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంతకుమారి, అమ్ముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, పోలీసు శాఖ, ఆలయ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగలలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు...



**అడ్డతీగల,పెన్ పవర్,నవంబర్19:** మండల కేంద్రమైన అడ్డతీగలస్థానిక గాంధీ సెంటర్లో, రాష్ట్ర ఏపీసీసీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మరియు పిసిసి డెలిగేట్ దంగేటి. సత్తిబాబు ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసిజయంతివేడుకలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో దంగేటి. సత్తిబాబు మాట్లాడుతూ, పేదరికం నిర్మూలనకై కృషిచేసిన భారత దేశపు మొదటి మహిళ ప్రధాని ఇందిరాగాంధీ అని అన్నారు. ఆమె దేశానికి ఎనలేని సేవలు అందించారు అని కాంగ్రెస్ పార్టీని ఏక తాటిపై నడిపించిన మహా వ్యక్తి ఇందిరాగాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు ముఖ్యఅతిధిగా భారత్ ఆదివాసి నియోజకవర్గ ఇన్చార్జ్ మధువీటి. అంజిరెడ్డి,ఎం. భాస్కర్, రమణ, టి. కృష్ణ పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలు చింతూరులో ఘనంగా

**చింతూరు పెన్ పవర్ నవంబర్ 19 :** దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేదల అభివృద్ధి కోసం జీవితాంతం శ్రమించారని, ఆమె సేవలు ఎన్నటికీ మరువలేనివని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ అహ్మద్ అలీ పేర్కొన్నారు. బుధవారం చింతూరులో ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. చింతూరు సెంటర్‌లోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు అర్పించి, అనంతరం కేక్ కట్ చేసి జయంతిని జరుపుకున్నారు. కార్యక్రమంలో సూడి కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ అక్బర్, కన్నారావు, సోయం, బొక్కిలి ప్రసాద్, ఎండి జోహార్, బొక్కిలి శ్రీరాములు, నరేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.





## ఎస్టీ కాలనీ యువతకు వాలీబాల్ క్రీడా సామగ్రి పంపిణీ



**చింతూరు, పెన్ పవర్ నవంబర్ 19 :** మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీ యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు బుధవారం జెకెసి ట్రస్ట్ ఛైర్మన్, తెలుగుదేశం మండలాధ్యక్షులు జమాల్ ఖాన్ వాలీబాల్ కిట్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు శారీరక ధారుఢ్యాన్ని పెంపొందించటంతో పాటు యువతలో ఉత్సాహం, శక్తి, బుద్ధి కుశలతను అభివృద్ధి చేస్తాయని తెలిపారు. ప్రతి యువకుడు క్రీడలలో చురుకుగా పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు ఈ. సాల్మన్ రాజు, రియాజ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ 108వ జయంతి



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 19:** ఉక్కు మహిళ భారతరత్న ఇందిరాగాంధీ 108వ జయంతిని బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట అంబేద్కర్ నగర్ లోని ఇందిరాగాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు, గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఇందిరాగాంధీ విగ్రహాలకు జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ పూలమాల అలంకరించి అంజలి ఘటించారు. ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి సభ్యులు వత్సవాయి సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జోడ చైతన్య, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు గొంప కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి సాయి తేజ




**చింతూరు, పెన్ పవర్ నవంబర్ 19:** మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి గుండి సాయి తేజ క్రీడల్లో సత్తా చాటాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన అండర్ 14 వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరుచిన సాయి తేజ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. నెల్లూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమయ్య తెలిపారు. సాయి తేజ విజయానికి పిటి ఇంద్ర రెడ్డి అందించిన ప్రత్యేక శిక్షణ దోహదం చేసిందని భీమయ్య పేర్కొన్నారు. విద్యార్థి ప్రతిభపై ఉపాధ్యాయ సిబ్బంది, వార్డెన్ ముత్తయ్య, నాగేశ్వరరావు, కన్నారావు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ప్రపంచ సిఓపిడి దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

### కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో అవగాహన-సేవ కార్యక్రమం



**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 19:** ప్రపంచ క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ దినోత్సవం సందర్భంగా కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో స్థానిక జనతా ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ ప్రవీణ్ నాథ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ మూడవ బుధవారం ప్రపంచ సీవో పి డి దినోత్సవం పాటిస్తారనీ, ఈ సంవత్సరం "జీవితానికి మీ ఊపిరితిత్తులు" అనే నినాదంపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. సిఓపిడి కి ప్రధాన కారణం ధూమపానం అని, అదేవిదంగా పారిశ్రామిక దుమ్ము, రసాయనాల పరిచయం వల్ల కూడా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతోందని పేర్కొన్నారు. పల్మనాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ నాథ్ మాట్లాడుతూసి ఓ పి డి అనేది దీర్ఘకాలిక శ్వాస సంబంధిత వ్యాధి అని, ఊపిరితిత్తులలో గాలి ప్రవాహాన్ని అడ్డుకోవడం వలన రోగికి శ్వాస తీసుకోవడం కష్టమవుతుందని వివరించారు. ఈ వ్యాధిలో క్రానిక్ బ్రోన్కైటిస్, ఎంఫిసెమా వంటి పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. సిఓపిడిముఖ్య లక్షణాలు:శ్వాస ఆడకపోవడం దీర్ఘకాలిక దగ్గు,శ్వాసలో గురక, పిల్లికూతలు,ఛాతీ బిగుతు,తరచు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు,చికిత్సగా సూచించిన చర్యలు:ధూమపానం పూర్తిగా మానివేయడం,ఇన్హేలర్ల ద్వారా వాయుమార్గాలను తెరవడం. ఇన్ఫెక్షన్లకు యాంటిబయాటిక్స్,ఊపిరితిత్తుల పునరావాసం,శ్వాస వ్యాయామాలు అవసరమైతే ఆక్సిజన్ థెరపీసిఓపిడి పై అవగాహన పెంపొందించి,ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంత ముఖ్యమో రోగులకు వైద్యులు వివరించారు.

## ప్రకృతిని కాపాడే మహత్తర సేవ - మొక్కలు నాటుదాం : వాసంశెట్టి సత్యం

### పరిశుభ్రతతో ఆరోగ్యం - పచ్చదనంతో ఆనందం



**రామచంద్రపురం, పెన్ పవర్, నవంబర్ 19:** ప్రకృతిని కాపాడే గొప్ప మార్గం మొక్కలు నాటడమేనని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం అన్నారు. బుధవారం రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు ఆధ్వర్యంలో జరిగిన పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక రత్నంపేట స్కూల్ సమీపం, లెప్రసీ కాలనీ వద్ద మొక్కలు నాటుతూ సత్యం మాట్లాడుతూ"నాటిన ప్రతి చెట్టు భవిష్యత్తులో నీడ, ఆక్సిజన్ అందించి మన ప్రాణాలను కాపాడుతుంది. ఒక చెట్టు లక్షల మందికి శ్వాసనిస్తుంది. చెట్ల పెంపకం ద్వారా భూతాపం తగ్గించవచ్చు" అని తెలిపారు. పట్టణ సుందరీకరణ కోసం ప్రతి ఒక్కరూ పచ్చదనం, పరిశుభ్రతపై కృషి చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూపట్టణ హరితవనం అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధులుగా రూ.4 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఆ నిధుల సహాయంతో రామచంద్రపురం పట్టణాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ. శ్రీకాంత్, ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎస్కే పిపీ ట్రస్ట్ ఛైర్మన్ సలాది నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, మోడ్రన్ విద్యాసంస్థల అధినేత జి.వి.రావు, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు జీవితానికి నమ్మకం - కూటమి ప్రభుత్వం

## అన్నదాత సుఖీభవ పథకంతో నిజమైన భరోసా: ఎమ్మెల్యే వనమాడి కొండబాబు






**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 19:**వైసిపి ప్రభుత్వ పాలనలో వంచనలకు గురైన రైతులకు కూటమి ప్రభుత్వం నిజమైన రక్షణగా నిలుస్తుందని, సూపర్ సిక్స్ హామీలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కింద నేడు రెండో విడత నిధులు రైతుల ఖాతాల్లో జమయ్యాయని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు తెలిపారు.బుధవారం మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ రెండో విడత నిధుల జమ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండబాబు పాల్గొన్నారు. అనంతరం రైతులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

గత వైసిపి పాలనలో జగన్ వాగ్దానాలు రైతులను తీవ్రంగా నిరాశపరిచాయని, అయితే కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది అని పేర్కొన్నారు.ప్రతి రైతుకు ఏడాదికి మొత్తం 20 వేల రూపాయల పెట్టుబడి సాయం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి అందిస్తున్నారని వివరించారు. 2025 ఆగస్టు 2న తొలి విడతగా ప్రతి రైతు ఖాతాలో రూ.7,000 (కేంద్రం రూ.2,000 ం రాష్ట్రం రూ.5,000) జమ చేసినట్టు, నేడు రెండో విడతగా మరో రూ.7,000 జమైందని తెలిపారు. పీఎం కిసాన్ తో కలిపి ఇదే రైతు కుటుంబాలకు గొప్ప ఆర్థిక భరోసా అవుతుందని అన్నారు.గత ప్రభుత్వంలో పేరుకే ఉన్న పథకాలు, వ్యవస్థల్లో లోపాలను కూటమి ప్రభుత్వం సరిచేసిందని, అర్హత ఉన్న ఒక్క రైతు కూడా నష్టపోకుండా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ సంకల్పం అని కొండబాబు స్పష్టం చేశారు.నేడు కమలాపురం నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించారని తెలిపారు.కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి జితేంద్ర, కూటమి శ్రేణులు మల్లిపూడి వీరు, మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్, బడేటి దేవి, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, నల్లూరి శ్రీనివాస్, మల్లాడి గంగాధరం, పురుషోత్తం, పల్లా సురేష్, నేమాని సత్యనారాయణ, మేడిశెట్టి బుజ్జి, జొన్నాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు, కౌలు రైతులకు కూటమి ప్రభుత్వం సమ న్యాయం

- రూరల్ లో అన్నదాత సుఖీ భవ-పీఎం కిసాన్ యోజన నగదు జమా
- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి




**రాజమహేంద్రవరం , పెన్ పవర్,నవంబర్ 19**
రాష్ట్రంలోని రైతులకు, కౌలు రైతులకు సమ న్యాయం చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశలో చర్యలు తీసుకుంటున్నామని రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి
స్పష్టం చేశారు. స్థానిక తొర్రేడు సొసైటీ కార్యాలయంలో బుధవారం జరిగిన "అన్నదాత సుఖీ భవ %-% పీఎం కిసాన్ రైతు సహాయం జమ కార్యక్రమం"లో రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల సంక్షేమం, ధాన్యం కొనుగోలు ప్రభుత్వ పథకాల అమలుపై ప్రసంగించడం జరిగింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మకానికి రైతులు ముందుకు రావడం ప్రభుత్వం పై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు.రూరల్ నియోజకవర్గ పరిధిలో 934 మంది రైతులు 4,500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారని వివరించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం పర్యవేక్షణ చేస్తోందని, తగిన మద్దతు ఇస్తుందన్నారు. అన్నదాత సుఖీ భవ%-%పీఎం కిసాన్ యోజన కింద రూరల్ మండలంలో 1,456 మంది రైతులకు రూ. 96 లక్షలు, కడియం మండలంలోని 3,846 మంది రైతుల ఖాతాలకు రూ. రూ.296 లక్షలు నేరుగా జమ చేసినట్లు తెలిపారు. రైతు, రైతు కూలీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో పనిచేస్తోందని తెలిపారు. రైతులు ఎరువులు, పురుగుల మందుల వాడకాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయ విధానాలు అనుసరించాలని, ఖర్చులు తగ్గి, నాణ్యమైన ఉత్పత్తులు లభిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో ఆర్మ్ స్ట్రాంగ్, వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.


# 120 కేజీల గంజాయి పట్టివేత ఇద్దరు అరెస్ట్



**చింతూరు పెన్ పవర్ నవంబర్ 19 :** ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు చింతూరు సబ్ డివిజన్ పోలీసులు భారీగా గంజాయి పట్టివేశారు. సబ్ డివిజన్ ఎస్డీపీవో బి. హేమంత్ పర్యవేక్షణలో చింతూరు సిఐ సిహెచ్. గోపాలకృష్ణ, ఎస్ఐ పి. రమేష్ బృందం బుధవారం సాయంత్రం నిర్వహించిన వాహన తనిఖీల్లో ఈ విజయం సాధించింది. ఒరిస్సా రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్‌కు బొలెరో వాహనంలో తవుడు బస్తాల కింద దాచిపెట్టి వినూత్న రీతిలో గంజాయిని రవాణా చేస్తున్నప్పుడు ఎర్రంపేట ఒరిస్సా (మోటు) రోడ్ జంక్షన్ వద్ద పోలీసులకు అనుమానం వచ్చి వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. ఈ క్రమంలో మొత్తం 120 కేజీల గంజాయిను స్వాధీనం చేసుకున్నారు. గంజాయితో పాటు బొలెరో వాహనాన్ని కూడా జప్తు చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. నిందితులు బిశ్వజిత్ మండల్, సుధీప్ హల్దార్‌లు మల్కనగిరి జిల్లా 71 క్యాంపుకు చెందినవారని చెప్పారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు ఆరు లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## పీఎం కిసాన్ సమ్మన్ నిధి యోజన రెండో విడత విడుదల - 18361 మంది రైతులకు 12.14 కోట్ల రూపాయల నేర జమ








**తాడేపల్లిగూడెం, నవంబర్ 19:**పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గ పరిధిలోని రైతులకు ఊరట కలిగిస్తూ పీఎం కిసాన్ సమ్మన్ నిధి యోజన రెండో విడత నిధులను విడుదల చేశారు. వెంకరామన్నగూడెం వద్ద ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూనియోజకవర్గంలోని 18361 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో మొత్తం ?12 కోట్లు 14 లక్షల రూపాయలు నేరుగా జమ కానున్నట్లు తెలిపారు. అర్హత గల ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి ?6,000 ఆర్థిక సహాయం అందించే ఈ పథకం రైతుల ఆర్థిక స్థిరత్వానికి మేలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, నిధులు సమయానికి జమ కావడం దానికి నిదర్శనమన్నారు.
కార్యక్రమానికి విశ్వవిద్యాలయ అధికారులు డా. బి. శ్రీనివాసులు (రిజిస్ట్రార్), డా. ఎం. మాధవి (డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్), డా. ఎస్. సూర్యకుమారి (డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్) మరియు ఇతర అధికారులు హాజరయ్యారు.
విస్తరణ సంచాలకులు డా. బి. గోవిందరాజులు మాట్లాడుతూ, రైతులకు సేవలందించడంలో విస్తరణ వ్యవస్థ కీలకమని, విశ్వవిద్యాలయాలు%-ఖఎఖ%లు%-%లైన్ విభాగాలు%-%వ్యవసాయ సంస్థలు కలిసి పనిచేసే సహకార విస్తరణ సేవలు (%జశీశ్రీశ్రీఖఎశీతీఖఅజవ జుఞవఅంఱశీఅ ాళవతీజఱఎవం%) ద్వారానే పంటల సమస్యలకు సమగ్ర పరిష్కారాలు అందవచ్చని అన్నారు. నూతన సాంకేతికతలను రైతుల వద్దకు చేరవేసే వేదికగా %ఖఎఖ%లు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.
కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల నిర్వహణ, ఖర్చులు తగ్గించే సాంకేతికతలు, సమగ్ర పోషక నిర్వహణ, నీటి సంరక్షణ విధానాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పీఎం కిసాన్ లబ్ధి నిరంతరంగా పొందాలంటే %వ-ఖజ% మరియు భూ రికార్డుల అప్‌డేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వలవల మల్లికార్జునరావు (రాష్ట్ర భవనం మరియు ఇతర కార్మిక సంఘాల సంక్షేమ బోర్డు చైర్మన్), ఈతకోట భీమశంకర్ రావు (బీజేపీ ఇంచార్జి, తాడేపల్లిగూడెం), ఆర్. గంగాధర్ రావు (ఏడీఏ), శ్రీమతి ఖౌషర్ భాను (ఆర్డీవో) తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ వనరులు, స్ప్రేయర్లు, సమాచార కరపత్రాలు, కృషి సాంకేతిక పుస్తకాలు పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో రైతులు కార్యక్రమానికి హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## ఆర్ఎస్ఎస్ మూలసిద్ధాంతాలను ప్రతి ఇంటికూ తీసుకెళ్లే కార్యాచరణ - డిసెంబర్ 1న తాడేపల్లిగూడెంలో హిందూ సమ్మేళనం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 19:**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భావానికి 100 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా, ఆర్ఎస్ఎస్ మూలసిద్ధాంతాలను ప్రతి ఇంటి వరకూ చేర్చేందుకు ప్రత్యేక కార్యాచరణలు చేపట్టనున్నట్టు రాష్ట్ర సంఘ వ్యాచారణి సభ్యులు ఓలేటి సత్యనారాయణ తెలిపారు. డిసెంబర్ 1వ తేదీన తాడేపల్లిగూడెంలో నిర్వహించే హిందూ సమ్మేళనానికి సంబంధించి మంగళవారం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ భవనంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ సమాజ నిర్మాణం, వ్యక్తి అభివృద్ధి, దేశ సేవకు కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. వర్గ, కుల, మత భేదాలకు అతీతంగా గత వందేళ్లుగా సేవలందిస్తున్న సంఘం, సమసమాజ నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని కృషి చేస్తుందని చెప్పారు. దేశవ్యాప్తంగా 1,20,000 ప్రాంతాల్లో హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.
ప్రతి కుటుంబాన్ని కలిసి ఆర్ఎస్ఎస్ చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణను తెలియజేసి హిందూ సమ్మేళనానికి ఆహ్వానించాలని కార్యకర్తలకు సూచించారు.
సమ్మేళనంలో పాల్గొన్న ప్రాంత సహసంఘ్ చాలక్ సుంకవల్లి రామకృష్ణ మాట్లాడుతూ, కులాలు-వర్గాల ఆధారంగా విభజన హిందూ సమాజాన్ని బలహీనపరుస్తుందని, ఐక్యమత్యంతో సంఘటితమై ముందుకు సాగాలన్నారు. బృహత్తరమైన ఈ సమ్మేళన విజయానికి అందరూ సహకరించాలని కోరారు.
సమ్మేళనం నిర్వహణపై బీజేపీ నాయకులు ఈతకోట తాతాజీ, టీ.భోగేశ్వరరావు, న్యాయవాది మాకా శ్రీనివాస్, అనురాధ తదితరులు సలహాలు సూచనలు ఇచ్చారు.
కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భోగి రెడ్డి ఆదిలక్ష్మి, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు కర్రి ప్రభాకర బాలాజీ, గట్టిం మాణిక్యాలరావు, కోట రాంబాబు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్, అడపా రమేష్, అప్పుడు సురేష్ రెడ్డి, జనసేన నాయకుడు చాపల రమేష్, రైల్వే జోనల్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు రవి అగర్వాల్, తాతా శ్రీనివాసరావు, ఐనం బాలకృష్ణ తదితర నియోజకవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే సమాజ ప్రగతి - ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ

**జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవం**




**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 19:**58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా, జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం 6వ రోజు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహిళా దినోత్సవం మరియు మహిళా సాధికారతపై చర్చా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన మండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ పాల్గొన్నారు. ముందుగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ ఏవిఎస్ సుబ్బలక్ష్మి, రిటైర్డ్ హిందీ పండిట్ గొల్లపల్లి శ్రీలక్ష్మీ కుమారి, డి ఆర్ డి ఏ శిక్షణ నిపుణులు ఎం.సత్యబాల పాల్గొన్నారు.కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.సీహెచ్ వెంకటరావు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ అన్నారు.మహిళను విద్య, నైపుణ్యం, ఆర్థిక స్వావలంబనతో బలపరిస్తే కుటుంబం నుంచే సమాజ అభివృద్ధి ప్రారంభమవుతుందని చెప్పారు. ఒక మహిళ విద్యావంతు రాలైతే ఒక తరానికి విద్య ప్రసరిస్తుందని, మహిళల సాధికారతకు ప్రభుత్వం అనేక అవకాశాలు, రక్షణ చట్టాలు, స్వయం సహాయక సంఘాలు, ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు వివరించారు.మహిళా దినోత్సవం ఒక్క జ్ఞాపకదినం కాదుబీ ఇది ప్రతి మహిళకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యతను గుర్తు చేసే రోజు అని పేర్కొన్నారు.దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ సేవలను ఈ సందర్భంగా స్మరించుకుంటూ అనేక సంక్షోభాలను ధైర్యంగా ఎదుర్కొని కఠిన నిర్ణయాలు తీసుకున్న శక్తిమంత నాయకురాలు అని ఆమె అన్నారు. ఈ రోజు మహిళా దినోత్సవాన్ని జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో నిర్వహించడం ఇందిరా గాంధీకి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్ . సిహెచ్ వెంకటరావు, ఉప గ్రంథాల అధికారి (ఇన్‌ఛార్జ్) కె.కిషోర్, సంస్థ సీనియర్ అసిస్టెంట్ ఎం. శ్రావ్య, గ్రంథాలయ సిబ్బంది ఏవిఎస్ . నాగేంద్ర కుమార్, ఎన్.వి.ఎస్ ఫణీంద్ర కుమార్, టి.వీర్రాజు, జి.దుర్గా ప్రసాద్, వి.అరుణ, కార్యాలయ సిబ్బంది ఎస్.రాజు,టి.సాయి వెంకట్రావు, అలాగే స్థానిక పి.ఆర్.కళాశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కావేరి ..సూపర్ సెహభాష్ అంటూ లోకేష్ కితాబు

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



చేసే పని ఏదైనా అంకిత భావంతో పనిచేస్తే గుర్తింపు దానంతట అదే వస్తుందంటారు. ఎక్కడో మూలన ఉన్నా కూడా మనం చేసే మంచి పని అదే పదిమందిలో సైతం గుర్తింపును తీసుకువస్తుందంటారు. ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న ఇష్టం, వినూత్న విద్యాబోధన చేయాలన్న తాపత్రయం, అంతకుమించి ప్రభుత్వ బడుల్లో పిల్లల్ని కార్పోరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలన్న సంకల్పం.. వెరసి ఆ ఉపాధ్యాయురాలికి మరింత పట్టుదలన తీసుకువచ్చాయి. అందుకే కృత్యాధార విద్యాబోధనతో బట్టీపట్టించడానికి పూర్తిగా స్వస్తి పలికించి వారికి అర్ధమయ్యే రీతిలో ఆటపాటల ద్వారా పాఠాలు చెబుతూ పిల్లల్లో విజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు. ఆమె అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట పురపాలక సంఘ పరిధిలో గొల్లపుంత శ్రీ శారద మున్సిపల్ ప్రైమరీ స్కూల్ టీచర్ అమలదాసు కావేరి.. మండపేటలోని గొల్లపుంత వద్దనున్న శ్రీశారద మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో ఏడాది క్రితం వరకు అసలు విద్యార్థులు లేక మూతపడే పరిస్థితి వచ్చిపండింది. సరిగ్గా అదే సమయంలో సింగిల్ టీచర్‌గా అమలదాసు కావేరీ అక్కడ నియమితులయ్యారు పిల్లలు లేరని ఒకింత నిరుత్సాహపడిన ఉన్న ఇద్దరు విద్యార్థులకు వినూత్నంగా విద్యాబోధన సాగించారు కావేరి. దీంతో ఆ పిల్లల సమీపంలోని తల్లిదండ్రులకు ఈ విషయం తెలిసి మా పిల్లల్ని స్కూల్‌కు పంపిస్తామని ముందుకు వచ్చారు. దీంతో ఇప్పుడు 11 మంది విద్యార్థులతో కళకళలాడుతూ కనిపిస్తోంది. పిల్లలు లేక మూతపడే స్థాయి నుంచి అక్కడ చదువుతున్న పిల్లలను చూసిన వారు తమ పిల్లల్ని కూడా ఇక్కడే చేర్పించాలన్నంతగా మార్పు తీసుకువచ్చారు కావేరీ. పిల్లలతో మమేకమై.. వారిలో ఒకరిగా కలిసిపోయి కృత్యాధార బోధనతో ముందుకు నడిపిస్తున్నారామె. ఇలా ఆటపాటలతో వినూత్న పద్దతుల్లో నేర్పిస్తున్న పాఠాలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయడంతో అవి ప్రజల్లోకి వెళ్లడం.. ఆనోటా ఈనోట టీచర్ కావేరీ డెడికేషన్ గురించి తెలియడంతో పిల్లలు రావడం పెరిగింది. ఈ వీడియోలు ఇన్‌స్టా గ్రామ్‌లో వస్తుండడంతో ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వరకు చేరాయి. ఆ టీచర్‌ను అభినందిస్తూ లోకేష్ తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. ఉపాధ్యాయురాలు అమలదాసు కావేరి అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట పురపాలక సంఘ పరిధిలోని గొల్లపుంత శ్రీ శారదా మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో ఎస్‌జీటీగా పనిచేస్తున్నారామె.ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన ఎక్స్ ఖాతాలో టీచర్ కావేరి ని ప్రశంసిస్తూ చేసిన ట్వీట్ వైరల్ అయ్యింది. లోకేష్ తన ఎక్స్ ఖాతాలో కావేరి విద్యార్థులతో ఆడి పాడుతూ బోధిస్తున్న వీడియోను షేర్ చేస్తూ "ప్రయత్నమే తొలి విజయం. జీరో అడ్మిషన్ ఉన్న స్కూల్‌ని 11 విద్యార్థులతో నడిపిస్తున్న కావేరికి అభినందనలు. పిల్లల వయసు, ఆలోచనలకు తగ్గట్లు వినూత్నమైన బోధనా పద్దతులతో పాఠాలు చెబుతున్న తీరు చాలా బాగుంది.. ఆటపాటలతో చదువు నేర్పిస్తూ నైతిక విలువలు, సంస్కృతి సంప్రదాయాలు, దేశభక్తిని బోధించడం చాలా సంతోషం, ఎఫ్ఎల్ఎన్, టీఎల్ఎం రీల్స్ తయారు చేసి సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడం ప్రశంసనీయం పర్యవరణ పరిరక్షణ లక్ష్యంగా కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేసిన మీ కృషి చాలా మందికి స్ఫూర్తినిస్తుందని అంటూ అభినందించారు..

**బోధనలోనూ ప్రత్యేక శైలిలో..**

మండపేట గొల్లపుంతలోని శ్రీ శారద మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో సింగిల్ టీచర్‌గా పనిచేస్తున్న కావేరి పిల్లలకు తనదైన శైలిలో పాఠాలు చెప్పడమే కాకుండా నైతిక విలువలు, సాంస్కృతిక సాంప్రదాయాలు, దేశభక్తి భావాలు కూడా బోధిస్తున్నారు. కేవలం బోధనకే పరిమితం కాకుండా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. పిల్లలతో ఆటపాటల ద్వారా పాఠాలు నేర్పించే ఆమె రీల్స్ ఇప్పుడు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. అంతే కాకుండా ఆడపిల్లలపై జరుగుతోన్న అఘాయిత్యాలపై అప్రమత్తం చేస్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి పిల్లల్ని అప్రమత్తం చేయడం, వారిలో ప్రతీ అంశంపై విషయ పరిజ్ఞానాన్ని సమపార్జన చేసేలా బోధించడం ఈ టీచర్ ప్రత్యేకం అంటూ విద్యార్థులు తల్లితండ్రులు కావేరీను అభినందనలతో ముంచెత్తుతున్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ తన ప్రయత్నాన్ని అభినందిస్తూ ఎక్స్‌లో ట్వీట్ చేయడంపై సంతోషం వ్యక్తంచేశారు టీచర్ కావేరి.. పిల్లలకు బట్టీపట్టే విధానాన్ని స్వస్తి పలికించి వారికి అర్ధమయ్యే రీతిలో పాఠాలు చెప్పడం ద్వారా వారిలో మరింత విజ్ఞానం, ఉత్సాహం కలుగుతుందని, అందుకే పిల్లలు స్కూల్‌కు చాలా ఉత్సాహంగా వస్తున్నారని తెలిపింది. లోకేష్ ట్వీట్ తర్వాత శారద మున్సిపల్ స్కూల్ కోసం సోషల్ మీడియాలో మంచి గుర్తింపు లభించింది..

# ప్రతి ఒక్కరికి 25 లక్షల హెల్త్ కవరేజీ

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

ఆంధ్రప్రదేశ్‌లో యూనివర్సల్ హెల్త్ పాలసీ'ని సంక్రాంతి నుంచి అమలు చేయనున్నారు. జనవరి 2026 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి వస్తున్న ఈ పథకం ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజీ అందించనుంది. పేదలకు ప్రత్యేక వరంగా రూ.5 లక్షల వార్షికాదాయం లోపు కుటుంబాలకు రూ.25 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందుతుంది. ఈ పథకంతో రాష్ట్రంలోని 1.43 కోట్ల పేద కుటుంబాలకు మేలు చేకూరుతుందని మొత్తం 5 కోట్ల మంది ప్రయోజనం పొందుతారని ఏపీ బయో డైవర్సిటీ బోర్డు చైర్మన్ విజయ్ కుమార్ ప్రకటించారు. ప్రస్తుతం 'డాక్టర్ ఎన్‌టీఆర్ వైద్యసేవ' పథకం అమల్లో ఉంది. ఈ పథకం కింద 24 గంటల్లో అందించే ఉచిత వైద్య సేవలను ఈ కొత్త భీమా పథకం ద్వారా 6 గంటల్లోపు అందించనున్నారు. ప్రస్తుతం 3,257 రకాల సేవలు అందుతున్నాయి. కొత్త విధానంలో కూడా ఇవి కొనసాగుతాయి. ఇది కేంద్ర ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేసి, నిధఉలు దుర్వినియోగం కాకుండా సమర్ధవంతంగా వినియోగించేలా రూపొందించారు. ఈ పథకం ప్రజలకు వరం అని విజయ్ కుమార్ చెబుతున్నారు. అందరికీ ఆరోగ్య రక్షణను హామీ ఇస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఏడాదికి రూ.25 లక్షల ఆరోగ్య భీమా అందుతుంది. ముఖ్యంగా, వార్షికాదాయం రూ.5 లక్షల లోపు ఉన్న పేద కుటుంబాలకు బీమా సంస్థల ద్వారా రూ.2.50 లక్షల వరకు నగదురహిత చికిత్స అందుతుంది. ఈ పథకంతో 1.43 కోట్ల పేద కుటుంబాలు, మొత్తం 5 కోట్ల ప్రజలు ప్రయోజనం పొందుతారు. ఇది రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని ప్రభుత్వం చెబుతోంది. ప్రధాన ఆరోగ్య కేంద్రాల (%ూఎజ%) , పట్టణ ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి రూ.194 కోట్లు కేటాయించారు. ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ నేతృత్వంలో 30 పాయింట్ల ఆరోగ్య సంస్కరణలు అమలులో ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రజలకు వేగంగా అందించాలని అధికారులకు సూచించారు. "సంక్రాంతి నుంచి ప్రతి పేదవారి ఇంటి ముందు ఆరోగ్య రక్షణ హామీ" అంటూ ప్రభుత్వం ప్రచారం కూడా చేస్తోంది. ప్రజలు ఈ పథకం గురించి మరిన్ని వివరాల కోసం స్థానిక ఆరోగ్య కేంద్రాలు లేదా టోల్ ఫ్రీ నంబర్ 104కు సంప్రదించవచ్చు. ఈ పథకం రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థకు మైలురాయిగా మారనుందని, పేదలకు నిజమైన వరం అవుతుందని విజయ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మంగయ్యమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్



**కాజులూరు, పెన్ పవర్,నవంబర్ 19:** మండలంలోని తణుకువాడకు చెందిన మాజీ ఎంపీటీసీ, వైఎస్సార్సీపీ నియోజకవర్గ బీసీసెల్ కన్వీనర్ పితాని సుబ్రహ్మణ్యం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పోక్స్ కోర్టు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ పితాని శ్రీనివాస్ కుటుంబాల్లో చోటుచేసుకున్న మాతృవియోగంపై రాజ్యసభ సభ్యులు ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ బుధవారం పరామర్శించారు.సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్‌ల తల్లి మంగయ్యమ్మ (79) ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ సందర్భంగా ఎంపీ సుభాష్ చంద్రబోస్ మంగయ్యమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.తరువాత మంగయ్యమ్మ భర్త వీరఘవులు, కుమారులు సత్యనారాయణ, రవిశేఖర్ తో పాటు పితాని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. పితాని కుటుంబం పార్టీకి సుదీర్ఘకాలంగా అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ఎంపీ సుభాష్ చంద్రబోస్ స్మరించు కున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, వారి దుఃఖంలో పార్టీ శ్రేణులు అండగా ఉంటాయని బోస్ భరోసా ఇచ్చారు.

# ఏపీలో మరో కొత్త నియోజకవర్గాలు.. కేంద్రం గ్రీన్ సిగ్నల్

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666




ఏపీలో నియోజకవర్గాల పునర్విభజనపై మరోసారి చర్చ ప్రారంభం అయింది. బీహార్ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం సృష్టించింది. దీంతో కేంద్ర ప్రభుత్వపరంగా నిర్ణయాలు శరవేగంగా తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా జమిలీ ఎన్నికలతో పాటు నియోజకవర్గాల పునర్విభజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అయితే రాజకీయంగా ముందుగా ఎన్డీఏ పక్షాలకు ప్రయోజనం కల్పించే విషయాలను మాత్రమే పెద్దపీట వేయాలని కేంద్రం భావిస్తోంది. అందులో భాగంగా అన్ని రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన పూర్తి చేస్తే రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందని అంచనా వేస్తోంది. ఇదే గాని జరిగితే ఏపీలో 50 అసెంబ్లీ నియోజకవర్గాలు పెరిగే అవకాశం ఉంది. విభజన సమయంలోనే రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలు పెరుగుతాయని కేంద్రం స్పష్టం చేసింది. అయితే విభజన జరిగి పుష్కరకాలం అవుతోంది. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. అయితే ఇప్పుడు ఎన్డీఏ కూటమిలో టిడిపి కీలక భాగస్వామి కావడం.. రాజకీయంగా అనుకూలమైన వాతావరణం ఉండడంతో నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రం పూనుకుంటుందన్న టాక్ వినిపిస్తోంది.ప్రస్తుతం ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 25 పార్లమెంటు స్థానాలు కొనసాగుతున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే మరో 50 అసెంబ్లీ సీట్లు పెరిగే అవకాశం ఉంది. 225 అసెంబ్లీ సీట్లు వరకు వచ్చే ఛాన్స్ కనిపిస్తోంది. పార్లమెంట్ స్థానాలకు సంబంధించి ఐదు నుంచి ఏడు పెరిగే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే దాదాపు మరో 6 పదవులు పెరిగే అవకాశం ఉంది. మొన్నటి ఎన్నికల్లో పొత్తులో భాగంగా చాలామంది అవకాశాలు కోల్పోయారు. అటువంటివారు పునర్విభజనతో కొత్త నియోజకవర్గాల ఏర్పాటు అవుతుందని భావిస్తున్నారు. తమకు తప్పకుండా ఛాన్స్ వస్తుందని అంచనా వేస్తున్నారు.వాస్తవానికి దేశంలో జన గణన జరగాల్సి ఉంది. చివరిసారిగా 2011 లో జరిగింది. ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన జరగడం ఆనవాయితీగా వస్తోంది. కానీ 2021లో జరగాల్సిన జనగణన కరోనా కారణంగా వాయిదా పడింది. ఇప్పటివరకు జనగణన పూర్తి చేయలేకపోయారు. అది జరిగితే కానీ కులగనన చేయలేరు. అయితే ఇప్పుడు జనగణన జరిగితే కానీ నియోజకవర్గాల పునర్విభజన చేయలేరని వార్తలు వచ్చాయి. అయితే దేశంలో ప్రజల కోసం ఎప్పుడైనా పాలనాపరమైన అంశాల్లో చేర్పులు మార్పులు చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోంది. అందుకే ఇప్పుడు జనగనన లేకుండానే నియోజకవర్గాల పునర్విభజన చేయవచ్చని అంశం తెరపైకి వచ్చింది. ప్రస్తుతం ఎన్డీఏ కూటమికి అనుకూల వాతావరణం ఉండడంతో నియోజకవర్గాల పునర్విభజన చేయవచ్చని వార్తలు వస్తున్నాయి.అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పార్లమెంట్ నియోజకవర్గాల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. మొన్నటి ఎన్నికల్లో ఏపీ నుంచి బిజెపి ఆరు ఎంపీ సీట్లను పొత్తులో భాగంగా తీసుకుంది. అసెంబ్లీ సీట్ల పరంగా 10 సీట్లు మాత్రమే తీసుకున్న బిజెపి.. పార్లమెంట్ స్థానాల విషయానికి వచ్చేసరికి సింహభాగం ప్రయోజనాలను కోరింది. ఇప్పుడు కూడా పునర్విభజన ద్వారా పార్లమెంట్ సీట్లు పెరిగితే అది బిజెపికి లాభం. తప్పకుండా చంద్రబాబు పార్లమెంట్ స్థానాలైతే ఇట్టే ఇచ్చేస్తారు. రాష్ట్రంలో అధికారంలో ఉండడం చంద్రబాబుకు ముఖ్యం. కేంద్రంలో అధికారంలోకి రావడం బిజెపికి ప్రధానం. అందుకే పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా రెండు పార్టీలు అడుగులు వేస్తాయి. సహకరించేందుకు జనసేన సైతం సిద్ధంగా ఉంది. దీంతో పునర్విభజన జరిగి తీరుతుందని సంకేతాలు వస్తున్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# పరకామణి కేసును తవ్వుతున్న టీటీడీ



బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మంగళవారం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. గతంలో పెదజీయర్ మఠం ఉద్యోగి రవికుమార్ 900 అమెరికన్ డాలర్లు దొంగిలించిన కేసును లోక్‌అదాలత్‌లో రాజీ చేసుకుని, ఆ రాజీ భాగంగా 14.5 కోట్ల రూపాయల విలువైన ఆస్తుల్ని టీటీడీకి విరాళంగా ఇచ్చిన వ్యవహారం వెనుక ఉన్న లోతైన కుట్రను పూర్తిగా బయటపెట్టేందుకు కొత్త క్రిమినల్ ఫిర్యాదు నమోదు చేయాలని బోర్డు ఏకగ్రీవంగా తీర్మానించింది.పెదజీయర్ మఠం ఉద్యోగి రవికుమార్ పరకామణి విభాగంలో విదేశీ కానుకలు లెక్కించే బాధ్యతల్లో ఉండేవారు. ఒక వ్యక్తి హుండీలో పడిన విదేశీ కరెన్సీని దొంగిలించడంతో టీటీడీ విజిలెన్స్ విభాగం పట్టుకుని అతనిపై కేసు పెట్టింది. కానీ కేసు విచారణలో ఉండగానే లోక్‌అదాలత్‌లో రాజీకి చేసుకున్నారు. ఆ వ్యక్తి నుంచి 14.5 కోట్ల రూపాయల విలువైన ఆస్తుల్ని టీటీడీకి విరాళంగా తీసుకున్నారు. అప్పటి బోర్డు దాన్ని అంగీకరించింది. కానీ "కేవలం 75 వేల రూపాయల దొంగతనం కోసం 14.5 కోట్ల భూమి ఎందుకు ఇచ్చాడు?" అనే ప్రశ్న ప్రస్తుత టీటీడీ బోర్డుకు వచ్చింది. ప్రస్తుతం ఈ వ్యవహారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణలోకి ఉంది. 2025 అక్టోబర్ 7న హైకోర్టు ఆదేశాల మేరకు ఏపీ సీఐడీ డీజీపీ పూర్తి విచారణ జరిపి సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇదే అంశం మరో రెండు కేసుల్లోనూ ప్రస్తావనకు వచ్చింది. ఇంతలో ఈ రాజీకి కారకుడైన అప్పటి అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి సతీష్ అనుమానాస్పదంగా మృతి చెందడంతో ఈ కేసులో మరిన్ని అనుమానాలు బలపడుతున్నాయి. అందుకే మంగళవారం టీటీడీ ట్రస్ట్ బోర్డు సమావేశంలో ఈ విషయం లోతుగా చర్చించారు. పాత కేసు తిరిగి తెరిచినా విచారణ పరిధి చాలా పరిమితం అవుతుందని, అందువల్ల కుట్ర మొత్తం బయటపడదని బోర్డు గుర్తించింది. అందుకే కొత్తగా క్రిమినల్ ఫిర్యాదు చేసి, ఈ రాజీ వెనుక ఉన్న ముసుగులు తొలగించాలని, గతంలో దాచిపెట్టిన ఇతర దొంగతనాలు, దుర్వినియోగాలు కూడా బయటపడేలా చూడాలని నిర్ణయించారు.2023 సెప్టెంబర్ 9న తిరుపతి కోర్టులో జరిగిన లోక్‌అదాలత్ రాజీని "కుట్రపూరితమైనది" అంటూ పూర్తిగా పక్కన పెట్టేందుకు కూడా బోర్డు సిద్ధమైంది. ఈ చర్య వల్ల ఒకే నేరానికి రెండుసార్లు శిక్ష ఆరోపణ రాకుండా జాగ్రత్తగా తీసుకుంటున్నామని బోర్డు స్పష్టం చేసింది. స్వామివారి హుండీలో పడిన ప్రతి రూపాయి దేవుడిదే, భక్తుల విశ్వాసం దేవుడి మీద ఉందని, ఆ విశ్వాసాన్ని దెబ్బతీసే ఏ చర్యనూ సహించబోమని బోర్డు ప్రకటించింది. ఈ నిర్ణయం పూర్తిగా పరిపాలనాపరంగా, భక్తుల భావాలను, సనాతన ధర్మ పవిత్రతను కాపాడే ఉద్దేశంతోనే తీసుకున్నామని బోర్డు సభ్యులు ఏకగ్రీవంగా పేర్కొన్నారు.

# ఉలిక్కపడ్డ అనకాపల్లి.. ఇద్దరు విదేశీయుల సంచారం.. కట్‌చేస్తే.

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

అనకాపల్లిలో తీవ్ర కలకలం రేగింది. అనుమాన్నాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు బంగ్లాదేశీయులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. కాకినాడ నుంచి వెళ్తుండగా పట్టుకున్నారు. నిఘా వర్గాల కీలక సమాచారం ఇవ్వడంతో అనకాపల్లి పోలీసులు అలర్ట్ అయ్యారు. పట్టుబడిన వారిలో ఒక వ్యక్తి, బాలిక ఉన్నారు. బంగ్లాదేశ్ బోర్డర్ దాటి భారత్‌లోకి ప్రవేశించినట్లు గుర్తించారు. తీవ్ర కలకలం సృష్టించిన ఘటనతో అనకాపల్లి ఉలిక్కిపడింది.అనకాపల్లిలో తీవ్ర కలకలం రేగింది. అనుమాన్నాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు బంగ్లాదేశీయులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. కాకినాడ నుంచి వెళ్తుండగా పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో ఓ వ్యక్తి, బాలిక ఉన్నారు. అనకాపల్లి పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. నిఘా వర్గాల సమాచారంతో ఓ బాలిక, మరో వ్యక్తి అనకాపల్లి రైల్వే స్టేషన్ పాత బుకింగ్ కౌంటర్ వద్ద ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ద పట్టుబడిన వ్యక్తి పేరు విక్రమ్ అలీ అలియాస్ మహమ్మద్ తయ్యబ్‌గా పోలీసులు గుర్తించారు. ఇతను 2012లో భారత్‌లోకి చొరబడ్డాడు. ఉత్తర ప్రదేశ్ అలీగడ్‌లో 10 ఏళ్లపాటు నివాసమున్నాడు. ఆ తర్వాత కాకినాడకు మకాం మార్చిన తయ్యాబ్.. మూడేళ్లుగా కాకినాడలోనే నివాసం ఉంటున్నాడు బంగ్లాదేశీ బాలికను పెళ్లి చేస్తానని నమ్మించి బోర్డర్ దాటించాడు తయ్యబ్. ఆ తరువాత ఆమెను తీసుకోచ్చి రెండు నెలలుగా కాకినాడలోని బంధించాడు. ఈ విషయం తెలుసుకున్న నిగా వర్గాలు ఇద్దరి కదలికలను గమనించారు. వారు కాకినాడ నుంచి అనకాపల్లి వరకు వచ్చినట్టు తెలుసుకొని అనాపల్లి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. విక్రమ్ అలియాస్ తయ్యబ్ సహా ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. విచారించి అసలు విషయాన్ని తెలుసుకున్నారు.తయ్యబ్ పై ఫోక్సో, ఫారినర్ యాక్ట్, పాస్పోర్ట్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్టు అనకాపల్లి సిఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. అలాగే అతన్ని కోర్టులో హాజరుపర్చగా కోర్టు తయ్యబ్‌కు 14 రోజుల రిమాండ్ విధించిందని తెలిపారు. బాలికను చిల్డ్రన్స్ హోమ్‌కు తరలించామన్నారు. ఈ కేసులో మరికొంత సమాచారం సేకరించేందుకు నిందితుడిని కస్టడీకి తీసుకొనే అంశాన్ని పరిశీలిస్తున్నామని పోలీసులు చెప్పుకొచ్చారు.

# భారీగా పెరిగిన కోడిగ్రుడ్లు

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

కార్తీక మాసం చివరికి వచ్చినా నిత్యవసరాల ధరల మోత తగ్గడం లేదు. మోంథా తుపాను సాకుతో రైతులు కూరగాయల ధరలు మండిస్తున్నారు. ఇక దళారుల సంగతి సరేసరి. వీళ్లు ఆడిందే ఆటగా జోరుగా దందా సాగిస్తున్నారు. కారీక మాసం ఆరంబానికి ముందున్న పరిస్థితులు ప్రస్తుతానికి పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. కిలో రూ.20 అమ్మిన కూరగాయలు ఇప్పుటు సెంచరీ కొడుతున్నాయి. ఓ వైపు పెరిగిన కూరగాయల ధరలు సామాన్య, మధ్య తరగతి జనాలకు చుక్కలు చూపిస్తుంటే.. మరో వైపు కోడిగుడ్ల ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి.కూరగాయలు ఎక్కువ శాతం కిలో వంద రూపాయలకు చేరుకుంటే.. కోడిగుడ్డు సైతం తగ్గేదే లే.. అంటూ ఏడు రూపాయలకు చేరింది. దీంతో వినియోగదారులు వీటిని కొనే మార్గంలేక లభోదిభోమంటున్నారు. ప్రస్తుతం కార్తిక మాసం ఉపవాసాలతోపాటు అయ్యప్ప దీక్షలు కూడా తీసుకునే సమయం. ఈ సమయంలో గుడ్లు వినియోగం సాధారణంగా తక్కువగా ఉంటుంది. అయితే ఇందుకు భిన్నంగా ఈసారి గుడ్డు ధరలు ఒక్కసారిగా అమాంతం పెరిగాయి. గత నెలలో రూ.5 నుంచి రూ.6 విక్రయించిన గుడ్డు.. ప్రస్తుతం రూ.7 నుంచి రూ.8 వరకు అమ్ముతుంది. ఇక డజను గుడ్లు రూ.98 వరకు పలుకుతున్నాయి. దీంతో జనాలు గుడ్లు కొనేందుకు ఆలోచిస్తున్నారు.డిమాండ్‌కు తగ్గట్టు సరఫరా లేకపోవడమే ధర పెరుగుదలకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు. ఇక అక్టోబరులో కిలో చికెన్ రూ.240 నుంచి రూ.260 ఉంటే.. ప్రస్తుతం రూ.20 నుంచి రూ.40 వరకు తగ్గింది. మాంసం ధరలు తగ్గితే గుడ్డురేటు మాత్రం పెరగడం పైపైకి వెళ్లడం విడ్డూరంగా ఉంది. మరోవైపు తెలంగాణలోనూ గుడ్లు, కూరగాయల ధరలు ఇదే మాదిరి చుక్కలు చూపిస్తున్నాయి.

## ప్లేయింగ్ 11లో నితీష్ కుమార్ రెడ్డి.. రెండో టెస్టులో నలుగురు ఆల్ రౌండర్లతో టీమిండియా




**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికాతో జరగబోయే రెండో టెస్ట్ కోసం తెలుగు ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి భారత టెస్ట్ స్క్వాడ్ లో చేరాడు. కోల్ కతా వేదికగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో నితీష్ గాయం కారణంగా ఆడలేదు. రెండో టెస్టుకు ఫిట్ గా ఉండడంతో నితీష్ జట్టులోకి వచ్చాడు. అంతేకాదు ఈ తెలుగు ఆల్ రౌండర్ ప్లేయింగ్ 11 లో చోటు దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. టీమిండియా కెప్టెన్ శుభమాన్ గిల్ స్థానంలో నితీష్ రెండో టెస్టులో తుది జట్టులోకి రానున్నట్టు సమాచారం. ఒక స్పెషలిస్ట్ బ్యాటర్ స్థానంలో ఆల్ రౌండర్ ఎలా వస్తాడనే అనుమానాలు ఉన్నాయి.

తొలి టెస్టులో వాషింగ్ టన్ సుందర్ మూడో స్థానంలో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. రెండు ఇన్నింగ్స్ ల్లో కలుపుకుంటే ఈ టెస్టులో ఇండియా టాప్ స్కోరర్. కఠిన పిచ్ పై దుర్భేధ్యమైన డిఫెన్స్ తో రాణించి తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. రెండో టెస్టుకి గిల్ అందుబాటులో లేకపోతే తుది జట్టులోకి దేవదత్ పడిక్కల్ లేదా సాయి సుదర్శన్ వస్తారని భావించారు. అయితే ఇప్పుడు కొత్త ట్విస్ట్ చోటు చేసుకుంది. పడిక్కల్, సాయి సుదర్శన్ ఇద్దరూ లెఫ్ట్ హ్యాండర్లే. మూడో స్థానంలో వచ్చే సుందర్, ఐదో స్థానంలో ఆడే పంత్ కూడా లెఫ్ట్ హ్యాండర్లే. ఓపెనర్ గా జైశ్వాల్ లెఫ్ట్ హ్యాండర్. వరుసగా ఇంత మంది లెఫ్ట్ హ్యాండర్లు ఉంటే సౌతాఫ్రికా జట్టును ఇబ్బంది పెట్టడం నష్టమే. సాయి సుదర్శన్ కు నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేసిన అనుభవం లేదు. మరోవైపు పడికల్ నాలుగో స్థానంలో ఎలా బ్యాటిం చేస్తాడో అనుమానంగా మారింది. దీంతో నాలుగో స్థానంలో భారత జట్టుకు రైట్ హ్యాండర్ కావాలి. నితీష్ ప్లేయింగ్

11లోకి వస్తే బ్యాటింగ్ తో పాటు బౌలింగ్ కూడా చేయగలడు. ఈ కారణంగా నితీష్ రెండో టెస్ట్ తుది జట్టులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. గౌహతి వేదికగా రెండో టెస్ట్ నవంబర్ 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి టెస్ట్ ఓడిపోయి తీవ్ర ఒత్తిడిలో ఉన్న టీమిండియా రెండో టెస్ట్ గెలవడం చాలా కీలకం.

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగడం ఆశ్చర్యానికి గురి చేసిన సంగతి తెలిసిందే. ఒకవేళ నితీష్ కుమార్ రెండో టెస్టులో ఆడితే ఇండియా నలుగురు ఆల్ రౌండర్లతో బరిలోకి దిగనుంది. వాషింగ్ టన్ సుందర్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా రూపంలో ఇప్పటికే జట్టులో ముగ్గురు స్పిన్ ఆల్ రౌండర్లు ఉన్నారు. నితీష్ వస్తే ఆ సంఖ్య నాలుగుకు చేరుతుంది.

## సిరీస్ మనదే: సౌతాఫ్రికా-ఏ తో మూడో వన్డేలో ఓడిన ఇండియా-ఏ



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా - ఎ జట్టుతో జరిగిన మూడో వన్డేలో ఇండియా-ఏ ఓడిపోయింది. బుధవారం (నవంబర్ 19) రాజ్ కోట్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో ఇండియా-ఏ పై సౌతాఫ్రికా%-%ఎ 73 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ల్హువాన్-డ్రే ప్రిటోరియస్ (123), రివాల్డో మూన్సామి(107) సెంచరీలతో చెలరేగి సఫారీ విజయంలో కీలక పాత్ర పోషించారు. భారీ ఛేజింగ్ లో ఇండియా పోరాడకుండానే చేతులెత్తేసింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 325 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో భారత-ఏ జట్టు 252 పరుగులకు ఆలౌటైంది.మూడో వన్డేలో ఓడిపోయినా మొదటి రెండు వన్డేలు గెలిచిన భారత-ఏ జట్టు సిరీస్ కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 325 పరుగుల భారీ స్కోర్ చేసింది. ల్హువాన్-డ్రే ప్రిటోరియస్ (123), రివాల్డో మూన్సామి(107) శతాకాలు బాది తొలి వికెట్ కు ఏకంగా 241 పరుగులు జోడించడం విశేషం. భారత బౌలర్లలో ఖలీల్ అహ్మద్, హర్షిత్ రానా, ప్రసిద్ కృష్ణ తలో రెండు వికెట్లు పడగొట్టారు. భారీ ఛేజింగ్ లో ఇండియా-ఏ ఏ దశలోనూ పోరాడలేకపోయింది. ఇషాన్ కిషాన్ (53), ఆయుష్ బదోని (66) హాఫ్ సెంచరీలు చేసి కాస్త పోరాడినా విజయానికి ఏ మాత్రం సరిపోలేదు. సౌతాఫ్రికా బౌలర్లలో న్యాబయోంజీ పీటర్ నాలుగు వికెట్లు పడగొట్టి విజయాన్ని అందించాడు.

**తొలి రెండు వన్డేలు మనవే:**

ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ (117) సెంచరీతో విజృంభించడంతో సౌతాఫ్రికా%-%ఎ జట్టుతో జరిగిన తొలి అనధికారిక వన్డే మ్యాచ్‌లో ఇండియా-ఏ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా గురువారం (నవంబర్ 13) జరిగిన ఈ పోరులో తొలుత సౌతాఫ్రికా టీమ్ నిర్ణీత 50 ఓవర్లలో 285/9 స్కోరు చేసింది. ఇండియా%-%ఎ 49.3 ఓవర్లలో 290/6 స్కోరు చేసి గెలిచింది. గైక్వాడ్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

రెండో వన్డే విషయానికి వస్తే ఇండియా-ఏ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత సౌతాఫ్రికా%-%ఎ 30.3 ఓవర్లలో 132 రన్స్‌కే కుప్పకూలింది. రివల్డో మూన్‌సామి (33) టాప్ స్కోరర్. హర్షిత్ రాణా (3/21), ప్రసిధ్ కృష్ణ (2/21) కూడా రాణించారు. అనంతరం ఛేజింగ్‌లో ఇండియా%-%ఎ 27.5 ఓవర్లలోనే 135/1 స్కోరు చేసి గెలిచింది. నిషాంత్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించించింది.


## చేజారిన రోహిత్ టాప్ ర్యాంక్.. వన్డేల్లో అగ్రస్థానికి న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో అగ్ర స్థానాన్ని కోల్పోయాడు. బుధవారం (నవంబర్ 19) ఐసీసీ ప్రకటించిన లేటెస్ట్ ర్యాంకింగ్స్ లో ఒక స్థానం దిగజారి రెండో స్థానానికి పడిపోయాడు. మూడో స్థానంలో ఉన్న న్యూజిలాండ్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్ రెండు స్థానాలు ఎగబాకి రోహిత్ ను వెనక్కి నెట్టి టాప్ కు చేరుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ లో అద్భుతంగా రాణించిన రోహిత్ వన్డేల్లో తొలిసారి నెంబర్.1 ర్యాంక్ చేరుకున్నాడు. అయితే రోహిత్ నెంబర్ 1 ర్యాంక్ ఒక నెలకే పరిమితమైంది. డారిల్ మిచెల్ విషయానికి వస్తే 1979 తర్వాత ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన తొలి న్యూజిలాండ్ ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. 46 సంవత్సరాల క్రితం వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ తరపున అగ్రస్థానంలో టర్నర్ నిలిచాడు. ఆ తర్వాత నాథన్ ఆస్టల్, రాస్ టేలర్, కేన్ విలియమ్సన్ లాంటి స్టార్ ఆటగాళ్లు వన్డే ర్యాంకింగ్స్ లో టాప్-5లోకి వచ్చినా అగ్ర స్థానానికి చేరుకోలేకపోయారు. మిచెల్ మాత్రం తన నిలకడైన ఆట తీరుతో నెంబర్ ర్యాంక్ కు చేరుకున్నాడు. వెస్టిండీస్ తో జరిగిన తొలి వన్డేలో 119 పరుగులు చేసిన మిచెల్ 782 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానికి చేరుకున్నాడు. టీమిండియా కెప్టెన్ శుభమాన్ గిల్ నాలుగో స్థానంలో ఉన్నాడు. ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్ ఇబ్రహీం జద్రాన్ మూడో స్థానంలో.. విరాట్ కోహ్లీ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రేయాస్ అయ్యర్ ఒక స్థానం మెరుగుపర్చుకొని ఎనిమిదో స్థానంలో నిలిచాడు. శ్రీలంకపై ఇటీవలే సెంచరీ చేసి రెండేళ్ల తర్వాత శతకం బాదిన పాకిస్థాన్ స్టార్ ప్లేయర్ బాబర్ అజామ్ ఒక స్థానం ఎగబాకి ఆరో స్థానానికి చేరుకున్నాడు. ఐర్లాండ్ బ్యాటర్ హ్యారీ టెక్టార్ 7 స్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ ప్లేయర్స్ ఫకర్ జమాన్, మహమ్మద్ రిజ్వాన్ శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలో అద్భుతంగా ఆడి ఏకంగా ఇద్దరూ ఐదు స్థానాలు ఎగబాకారు. రిజ్వాన్ 28 నుంచి 23కి.. ఫకర్ జమాన్ 31 నుంచి 26 ర్యాంక్ కు చేరుకున్నాడు.

# బాలయ్య ఫ్యాన్స్ థియేటర్లలో ఊగిపోవాలి





నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన - అఖండ 2- డిసెంబర్ 5న అత్యంత భారీగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రం బ్లాక్ బస్టర్ - అఖండ - కు సీక్వెల్ అన్న సంగతి తెలిసిందే. ఇందులో బాలయ్య బాబు ఎనర్జీతో పాటు, మాస్ విశ్వరూపాన్ని చూడబోతున్నామని ఇప్పటికే బోయపాటి శ్రీను వెల్లడించారు. ఇక బాలయ్య మాస్ ఫ్యాన్స్ కి స్పెషల్ ట్రీటిచ్చేందుకు రెండవ సింగిల్ -జాజికాయ జాజికాయ-ను టీమ్ విడుదల చేసింది. ఈ పాటకు బాలయ్య మాస్ స్టెప్స్, సంయుక్త మీనన్ గ్లామర్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఒక భారీ సెట్ లో దీనిని విజువల్ రిచ్ గా చిత్రీకరించిన తీరుకు ప్రశంసలు కురుస్తున్నాయి. ఇక సాంగ్ ఆద్యంతం సంయుక్త మీనన్ గ్లామర్ ఎలివేషన్, ఎనర్జిటిక్ స్టెప్పులు మాస్ ని ఆకట్టుకున్నాయి.సాంగ్ లాంచ్ వేడుకలో సంయుక్త మీనన్ మాట్లాడుతూ.. -నేను తెలుగు కమర్షియల్ సినిమాకి పెద్ద అభిమానిని. థియేటర్లలో పండగ వాతావరణం రావాలంటే బోయపాటి- బాలయ్య బాబు కాంబినేషన్ సినిమానే రావాలి. ఈ పాట బర్త్ డే నేపథ్యంలో వచ్చే పాట. దీనిని నటసింహం నందమూరి బాలకృష్ణ అభిమానులను ఆకర్షించేలా తెరకెక్కించాలని దర్శకుడు బోయపాటి ప్లాన్ చేసారు. బాలయ్య ఫ్యాన్స్ డ్యాన్సులు చేయాలని అన్నారు. దానికి తగ్గట్టే భాను మాస్టర్ స్టెప్పులను కంపోజ్ చేసారు. నేను ఈ స్టెప్పుల్ని బాగా ఎంజాయ్ చేసాను. ఈ సినిమాలో ప్రత్యేక పాటలో అవకాశం రాగానే వెంటనే ఓకే చేసాను. నా పాత్ర గురించి చెప్పాలని ఉన్నా దానిలో ఒక సస్పెన్స్ ఉంది. అందుకే చెప్పలేకపోతున్నాను - అని పేర్కొంది. ఈ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు. ఆది పినిశెట్టి విలన్‌గా నటిస్తున్నారు. -బజరంగీ భాయిజాన్- ఫేమ్ హర్షాలీ మల్హోత్రా ఓ కీలక పాత్రధారి. డిసెంబర్ 5న అత్యంత భారీగా ఈ సినిమా విడుదల కానుంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com